

బెల్టు షాపులపై పట్టింపు లేదా ఎక్సైజ్ శాఖ ఎస్సై ని నిలదీసి అడుగుతున్న సర్పంచ్

ఆలేరు నవంబర్ 3 (ప్రజా జ్యోతి)

గ్రామాలలో ఉండే బెల్టు షాపులపై ఎక్సైజ్ శాఖ అధికారులకు పట్టింపు లేనట్టే కనిపిస్తున్నారని టంగుటూరు గ్రామ సర్పంచ్ జూకంటి అనిల్ ద్వజమెత్తారు.

వివరాలు 2లో

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

బుధవారం 04 నవంబర్ 2026 పేజీలు:17

ఐడియల్ డిటోనేటర్ కంపెనీలో భారీ పేలుడు



నార్కట్ పల్లి, నవంబర్ 3 (ప్రజా జ్యోతి):

నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలం గోపలాయపల్లి ఐడియల్ కంపెనీలో బ్లాస్టింగ్ ప్రమాదం జరిగింది. బ్లాస్టింగ్ దాటికి చెల్లాచెదరైన భవనాలు ముక్కలు ముక్కలుగా ఎగిరిపడ్డాయి. ఈ పేలుడు ఘటనలో నలుగురు కార్మికులు గాయాలు కాగా అందులో ఒకరి పరిస్థితి విషమం కావునట్లు సమాచారం.

వివరాలు 2లో

- బ్లాస్టింగ్ దాటికి చల్ల చెదురైన భవన భాగాలు నలుగురికి గాయాలు
- ముగ్గురిని హైదరాబాద్కు తరలించగా, మరొకరికి కామినేని ఆసుపత్రిలో చికిత్స
- ఒకరి పరిస్థితి విషమం మరో ముగ్గురికి గాయాలు
- ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రమాదంపై విచారణ

నకిరేకల్ పోలీస్ స్టేషన్‌లో సీజ్ చేసిన బైకులు మాయం!





- జిల్లాల కోసం విక్రయించినట్లు కానిస్టేబుల్‌పై ఆరోపణలు- రూ.5 వేల నుంచి రూ.15 వేల వరకు ఒక్కో బైకు అమ్మినట్లు ప్రచారం- మూడు బైకులు స్వాధీనం.. కొనుగోలుదారులను విచారిస్తున్న పోలీసులు

2 లో



విద్యార్థులకు నైపుణ్య శిక్షణను విస్తరించాలి..


- ఐటీ టవర్‌లో స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులు పెంచాలి..- విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి..
- జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్గొండ, నవంబర్ 3 (ప్రజాజ్యోతి):

దేశ నవనిర్మాణంలో నైపుణ్యం కలిగిన యువత కీలక పాత్ర పోషిస్తారని, విద్యార్థుల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులను మరింత విస్తరించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం నల్గొండ పట్టణంలోని ఐటీ టవర్‌ను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి, అక్కడ నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాలు, కంపెనీల పనితీరును పరిశీలించారు.తొలుత భవనంలోని పీఎం విశ్వకర్మ శిక్షణ కేంద్రాన్ని సందర్శించి, ఇప్పటివరకు ఎంతమందికి శిక్షణ అందించారు? ప్రస్తుతం ఎంతమంది శిక్షణ పొందుతున్నారనే వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.

వివరాలు 2లో

కోదాడలో మెడికల్ మాఫియా ఆగడాలకు అడ్డుకట్ట పడేదెప్పుడు?



02

- కాలం చెల్లిన మందుల విక్రయాలపై ఆరోపణలు?
- ప్రజారోగ్యంతో చెలగాటం ఆపాలి!- ధరలపై పర్యవేక్షణ కరువు..
- ప్రజల ప్రాణాలతో చెలగాటమా?

విద్యార్థులకు నైపుణ్య శిక్షణను విస్తరించాలి..

మొదటిపేజీ తరువాయి

ఇప్పటివరకు సుమారు 500 మందికి శిక్షణ అందించినట్లు నిర్వాహకులు కలెక్టర్‌కు వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం, నాగార్జున కళాశాల, ఇతర డిగ్రీ కళాశాలలకు చెందిన విద్యార్థులకు పెద్ద సంఖ్యలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించాలని సూచించారు. ప్రస్తుత పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులకు శిక్షణ ఇచ్చి, ఉద్యోగ, స్వయం ఉపాధి అవకాశాలు పొందేలా ప్రోత్సహించాలని అన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సుల్లో శిక్షణ పొందే విద్యార్థుల సంఖ్యను మరింత పెంచాలని ఆదేశించారు.అనంతరం ఐటీ టవర్ మేనేజర్ ఎన్. ప్రకాశ్‌తో మాట్లాడుతూ, ఐటీ టవర్‌లో ఎన్ని కంపెనీలు పనిచేస్తున్నాయి? వాటి నిర్వహణకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. సుమారు వెయ్యి కంపెనీలు ఉన్నట్లు మేనేజర్ వివరించగా, నిర్వహణ ఖర్చులు చెల్లించని సంస్థల నుంచి తప్పనిసరిగా మెయింటెనెన్స్ ఛార్జీలు వసూలు చేయాలని కలెక్టర్ సూచించారు.తదుపరి విజువల్ ఎఫెక్ట్స్, వీడియో ఎడిటింగ్ తరగతులను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న శిక్షణను పరిశీలించారు. ఎంతమంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారు? ఏఐ టూల్స్‌ను ఏ విధంగా వినియోగిస్తున్నారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా విద్యార్థులకు నాణ్యమైన శిక్షణ అందించాలని కలెక్టర్ సూచించారు. ఐటీ టవర్‌లోని సంస్థలు నిబంధనల ప్రకారం నిర్వహణ ఖర్చులను తప్పనిసరిగా చెల్లించాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఐటీ టవర్ డిప్యూటీ జోనల్ మేనేజర్ ఎన్. ప్రకాశం, ఇతర కంపెనీల అధికారులు పాల్గొన్నారు.



నకిరేకల్ పోలీస్ స్టేషన్‌లో సీజ్ చేసిన బైకులు మాయం!

మొదటిపేజీ తరువాయి

నల్లగొండ, నవంబర్,3(ప్రజా జ్యోతి ప్రతినిధి)

నకిరేకల్ పోలీస్ స్టేషన్‌లో వివిధ కేసులకు సంబంధించి సీజ్ చేసి భద్రపరిచిన మోటార్ సైకిళ్లు మాయమైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించిన ఓ కానిస్టేబుల్ సీజ్ చేసిన మోటార్ సైకిళ్లను అక్రమంగా విక్రయించినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కరోనా సమయంలో ఈ వ్యవహారం జరిగినట్లు సమాచారం.సదరు కానిస్టేబుల్ సైదులు తనకు పరిచయమున్న వ్యక్తులకు ఒక్కో మోటార్ సైకిల్‌ను రూ.5 వేల నుంచి రూ.15 వేల వరకు విక్రయించినట్లు ప్రచారం జరుగుతోంది. తన వ్యక్తిగత అవసరాలు, జల్సాల కోసం ఇలా ఎన్ని వాహనాలను విక్రయించారన్నది ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.ఈ వ్యవహారంపై నల్గొండ జిల్లా పోలీసు ఉన్నతాధికారులు సీరియస్‌గా ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే వాహనాలు కొనుగోలు చేసిన ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం. వారి వద్ద నుంచి మూడు మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంలో మరిన్ని వాహనాలు విక్రయించారా? ఇంకా ఎంతమంది ఈ కొనుగోళ్లలో భాగస్వాములయ్యారు? అనే కోణంలో పోలీసులు విచారణ కొనసాగిస్తున్నట్లు సమాచారం.2009 బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుల్ సైదులు గతంలో హోంగార్డుగా నకిరేకల్ పోలీస్ స్టేషన్‌లో చాలాకాలం విధులు నిర్వహించారు. అనంతరం నకిరేకల్, శాలిగౌరారం, కేతేపల్లి, కట్టంగూరు పోలీస్ స్టేషన్లలో పనిచేశారు. ప్రస్తుతం కేతేపల్లి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్నట్లు సమాచారం. అయితే ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో సైదులు ప్రస్తుతం అందుబాటులో లేరని, పరారీలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.గతంలో ఏయే పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహించిన సమయంలో ఎన్ని వాహనాలను విక్రయించారు? నకిరేకల్ పోలీస్ స్టేషన్‌లో సీజ్ చేసిన వాహనాల్లో ఎన్ని మాయమయ్యాయి? ఈ వ్యవహారంలో మరెవరైనా సహకరించారా? అనే అంశాలపై పూర్తిస్థాయి విచారణ జరగాల్సి ఉంది.ప్రజలకు భద్రత కల్పించాల్సిన పోలీసు శాఖలోనే ఇలాంటి ఆరోపణలు రావడం చర్చనీయాంశంగా మారింది. పోలీసుల విచారణ పూర్తయితే ఈ వ్యవహారంలో మరిన్ని సంచలన విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

బెల్టు షాపులపై పట్టింపు లేదా

మొదటిపేజీ తరువాయి

మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన సర్వసభ సమావేశాలలో ఎక్సైజ్ శాఖ పోలీసులను వారు అడుగుతూ గ్రామాల్లో బెల్ట్ షాపులను కట్టడి చేయకుండా పర్యవేక్షణ లోపం కనబడుతుందని తెలిపారు పాఠశాల గుడి ప్రభుత్వ భవనాల పరిసరాలలో మద్యం విచ్చలవిడిగా తాగి సీసలు పగులగొడుతూ యువత చెడు అలవాట్లకు గురవుతున్నారని అందుకు కారణం ఎక్సైజ్ శాఖ పోలీసులు సమాధానం చెప్పాలని సూటిగా ప్రశ్నించారు. ఆప్కారి శాఖ అంటేనే సర్వసభ సమావేశానికి ముఖ్యులు అలాంటి సమావేశానికి ఆఫర్ సీఐ రాకపోవడం ఎస్సైగా బాధ్యతలు రెండు రోజుల క్రితం తీసుకున్న కొత్తవారిని పంపించడం సరి కాదని పేర్కొన్నారు గ్రామాలలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు అమ్ముతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారన్నారు. ఇలా ప్రజలను విద్యార్థులను ఇబ్బంది పెట్టే విధంగా బెల్ట్ షాపులను నడపవద్దని సమావేశంలో సూటిగా అడిగారు. మూతపడిన పాఠశాలలు తెరవాలంటే విద్యార్థులు ఉన్నప్పటికీ ఉపాధ్యాయులు వృత్తి విషయంలో నిర్లక్ష్యం వహిస్తూ దగ్గర ఉన్న ప్రాంతాలకు వెలుతు పాఠశాలలో బోధిస్తున్నారు. మూతబడిన పాఠశాలను తెరవాలని ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు చర్యలు తీసుకున్నప్పటికీ విద్యాధికారులు మాత్రం అవేమీ పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలలో మిషన్ భగీరథ నీళ్లు సరిగ్గా రావడంలేదని పలు గ్రామాల సర్పంచులు అధికారులకు మొరపెట్టుకున్నప్పటికీ అధికారులు మాత్రం అవేమీ పట్టించుకోవడంలేదని పైపులైన్లు లీకేజీ అయినప్పటికీ చూసి చూడనట్టు అధికారులు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

కోదాడలో మెడికల్ మాఫియా ఆగడాలకు అడ్డుకట్ట పడేదెప్పుడు?

మొదటిపేజీ తరువాయి కోదాడ టౌన్ , నవంబర్ 3(ప్రజా జ్యోతి) :

పట్టణంలో కొన్ని మెడికల్ షాపుల నిర్వహణ, మందుల విక్రయాల తీరుపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాలం చెల్లిన మందులు, అనుమతులు లేని ఔషధాల విక్రయాలు, ఎంఆర్‌పీ కంటే అధిక ధరలకు మందులు అమ్ముతున్నారనే ఆరోపణలు ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. ఆసుపత్రుల పేరుతో పరీక్షల భారం మోస్తున్న రోగులకు, మందుల కొనుగోళ్ల రూపంలోనూ అదనపు ఆర్థిక భారం పడుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి.ఒకే ఆసుపత్రి పరిధిలో ఐదారు మెడికల్ షాపులు నిర్వహిస్తున్నారనే అంశంపైనా, కొన్ని చోట్ల శాంపిల్స్ కోసం ఇచ్చిన మందులను విక్రయిస్తున్నారనే ఆరోపణలపైనా సంబంధిత అధికారులు సమగ్ర విచారణ చేపట్టాల్సిన అవసరం ఉంది. ఈ ఆరోపణల్లో వాస్తవాలను అధికారిక తనిఖీల ద్వారా నిర్ధారించాలి. మందుల నాణ్యత, గడువు తేదీలు, విక్రయ అనుమతులు, బిల్లుల జారీ, ఎంఆర్‌పీ అమలు వంటి అంశాలను డ్రగ్స్ కంట్రోల్ అధికారులు తనిఖీ చేయాలి. నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే సంబంధిత యాజమాన్యాలపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలి. గడువు ముగిసిన మందులను విక్రయాల నుంచి తొలగించి, ప్రజలకు సురక్షితమైన ఔషధాలు అందేలా చర్యలు చేపట్టాలి.

ప్రజల ప్రాణాలతో ముడిపడిన వైద్య రంగంలో నిర్లక్ష్యానికి, అక్రమాలకు తావుండకూడదు

ప్రజల ప్రాణాలతో ముడిపడిన వైద్య రంగంలో నిర్లక్ష్యానికి అక్రమాలకు తావు లేకుండా సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపించిందనే విమర్శలకు తెరదించుతూ, కోదాడలోని మెడికల్ షాపులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. కొన్ని మెడికల్ షాపులలో అక్రమంగా దందాలు కొనసాగిస్తున్న సంబంధిత అధికారులు వాటిపై చర్యలు తీసుకోకపోవడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ముడుపుల ఆరోపణలపైనా నిష్పక్షపాత విచారణ జరిపి, తప్పు చేసిన వారిని బాధ్యత వహించేలా చేయాలి.

ప్రజారోగ్యమే ప్రథమ ప్రాధాన్యంగా భావించి జిల్లా డ్రగ్స్ కంట్రోల్ అధికారులు తక్షణమే స్పందించాలి.

కొన్ని మెడికల్ షాపుల యాజమాన్యాలు మాయే పెద్ద షాపులంటూ మా వద్ద దొరకని మందులు అంటూ ఉండవని ప్రచారం చేసుకుంటున్న షాపులపై పర్యవేక్షణ ఎక్కడ? మందుల విక్రయాల్లో పారదర్శకతను పెంచి, రోగులకు న్యాయం చేయాలని పలువురు వాపోతున్నారు. డాక్టర్ రాసే డ్రగ్ ఒకటి వీరిచ్చేది మరొకటి ఇదేంటని బాధ్యులు అడిగితే దానికి రిలేటెడ్ గా ఈ మందు పనిచేస్తాదని వారికి కట్టబెడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన వ్యవస్థే నిర్లక్ష్యానికి గురైతే సామాన్యుడికి రక్షణ ఎక్కడ? అన్న ప్రశ్నకు అధికారులు సమాధానం చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది.

ఐడియల్ డిటోనేటర్ కంపెనీలో భారీ పేలుడు

మొదటిపేజీ తరువాయి

ఘటన లో ఒరిస్సా రాష్ట్రానికి చెందిన ప్రతాప్ కు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం హైదరాబాద్ కు తరలించారు. అదేవిధంగా ఈశ్వర్ ప్రధాన్ ఉత్తమ్ కుంభీర్ స్వల్ప గాయాలయ్యాయి. మంగళవారం తెల్లవారుజామున సుమారుగా 6 గంటల సమయంలో ఒక్కసారిగా భారీ శబ్దం రావడంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భయాందోళనకు గురయ్యారు. అదేవిధంగా కంపెనీలో కార్మికులు ఒక్కసారిగా భారీ శబ్దానికి భయాందోళనలకు గురై కంపెనీ నుండి పరుగులు తీసినట్లు సమాచారం. హెచ్ఎం ఎక్స్ పౌడర్ ఫీలింగ్ క్రమంలో ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. స్థానిక రెవిన్యూ అధికారులు, పోలీసు అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాద వివరాలను సేకరించారు.

అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

పెన్‌పహాడ్ నవంబర్ 3 ప్రజాజ్యోతి):

మండల పరిధిలో ఎన్. అన్నారం గ్రామంలో అకాల వర్షాల కారణంగా చేతికొచ్చిన వరి పంట నేలపాలై తీవ్రంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు వీరబోయిన రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఎన్. అన్నారం గ్రామంలో అఖిల భారత కిసాన్ సభ (ఏ ఐ కె ఎస్) 36వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని రైతు సంఘం ఆధ్వర్యంలో కరపత్రాలను విడుదల చేసి ప్రచారం నిర్వహించారు.అనంతరం వీరబోయిన రవి మాట్లాడుతూ, అకాల వర్షాల వల్ల వరి కోతకు సిద్ధంగా ఉన్న వరి పంట నేలకొరిగి రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే పెట్టుబడుల భారం, సాగు ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న రైతులకు అకాల వర్షాలు మరింత నష్టాన్ని కలిగించాయని అన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.30 వేల చొప్పున నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ శాఖ అధికారులు తక్షణమే గ్రామాల్లో పర్యటించి, పంట నష్టాన్ని క్షేత్రస్థాయిలో అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక అందించాలని కోరారు.అలాగే నవంబర్ 15వ తేదీన నల్లగొండ పట్టణంలోని ఎన్.జి. కళాశాల మైదానంలో లక్షలాది మంది రైతులతో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని రైతులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సతీష్, నాగయ్య, సైదులు కలం చర్ల లింగయ్య ,వెంకన్న, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



సన్న బియ్యాన్ని విక్రయించవద్దు..

ప్రభుత్వ సంక్షేమ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి!

అక్రమంగా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

దేవరకొండ, నవంబర్ 03, (ప్రజా జ్యోతి) :

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యాన్ని ఇతరులకు విక్రయించకుండా తమ కుటుంబ అవసరాలకు మాత్రమే వినియోగించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆహార భద్రత కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోంది. అయితే, కొంతమంది లబ్ధిదారులు తమకు అందుతున్న సన్న బియ్యాన్ని కుటుంబ అవసరాలకు వినియోగించుకోకుండా ఇతరులకు విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. ఇలాంటి చర్యల వల్ల ప్రభుత్వ సంక్షేమ పథకం అసలు లక్ష్యం దెబ్బతినడంతో పాటు, భవిష్యత్తులో అర్హులైన పేదలకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది.ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గి కరువు పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని, వ్యవసాయ దిగుబడులపై ప్రభావం పడవచ్చని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆహార ధాన్యాల విలువను గుర్తించి, ప్రభుత్వం అందిస్తున్న బియ్యాన్ని బాధ్యతాయుతంగా వినియోగించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.మరోవైపు, రేషన్ సన్న బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేయడం, బ్లాక్ మార్కెట్‌కు తరలించడం, ఇతర వ్యాపార అవసరాలకు మళ్లించడం వంటి చర్యలను అరికట్టేందుకు సంబంధిత అధికారులు, పోలీసులు నిరంతర తనిఖీలు నిర్వహించాలని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.నిత్యావసర వస్తువుల చట్టం--1955, ప్రజా పంపిణీ వ్యవస్థ నియంత్రణ ఉత్తర్వులు--2015 నిబంధనల ప్రకారం రేషన్ బియ్యం అక్రమ మళ్లింపు, నిల్వలు, పంపిణీలో అవకతవకలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉంది.కావున మండల ప్రజలందరూ ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోను విక్రయించకుండా తమ కుటుంబ అవసరాలకు వినియోగించుకోవాలి. ప్రజల సహకారంతోనే ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్థవంతంగా, నిరంతరాయంగా కొనసాగుతాయని ప్రతి ఒక్కరూ గుర్తించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

రేణుక ఎల్లమ్మకు ప్రత్యేక పూజలు

ఆలేరు నవంబర్ 3 (ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో క్రాంతి నగర్ లో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా ఈ కార్యక్రమానికి సుదగాని సాగర్ దంపతులు హాజరై అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు మంగళగిరి రాజు , భాను చందు అనురాధ ప్రశాంతి , నిర్వాహకులు శ్రీనివాస్ పద్మ, మహాలక్ష్మి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.





పంటల వైవిధ్యీకరణతోనే అధిక దిగుబడులు పాత్లావత్ తండాలో రైతులకు అవగాహన

కొండమల్లేపల్లి, నవంబర్ 3, (ప్రజా జ్యోతి):

యాసంగి సాగులో రైతులు పంటల వైవిధ్యీకరణను అనుసరించాలని దేవరకొండ ఏడీఏ శ్రీలక్ష్మి సూచించారు. మండలంలోని పాత్లావత్ తండాలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కేతి బచావో అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రైతులు వరి సాగుకే పరిమితం కాకుండా శనగ, పెసర, మినుము, వేరుశనగ వంటి ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలన్నారు. భూమి స్వభావం, నీటి లభ్యతను బట్టి పంటలను ఎంపిక చేసుకోవాలని తెలిపారు. పంటల మార్పిడి ద్వారా భూసారం కాపాడుకోవడంతో పాటు పెట్టుబడి ఖర్చులు తగ్గించుకోవచ్చని వివరించారు. ఆధునిక సాగు పద్ధతులను పాటిస్తూ వ్యవసాయ అధికారుల సూచనలు తీసుకోవాలని కోరారు. సమావేశానికి మండల వ్యవసాయ అధికారి అధ్యక్షత వహించగా, వ్యవసాయ విస్తరణ అధికారి, పాత్లావత్ తండా రైతులు పాల్గొన్నారు.

టీజీఈఆర్‌సీ బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

- మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డితో కలిసి హాజరు

దేవరకొండ, నవంబర్ 03, (ప్రజా జ్యోతి) :

తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి (టీజీఈఆర్‌సీ) ఆధ్వర్యంలో విద్యుత్ కొనుగోలు ప్రతిపాదనలపై నిర్వహించిన బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్, మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి విద్యుత్ కొనుగోలు ప్రతిపాదనలపై తన అభిప్రాయాలను, వాదనలను విద్యుత్ నియంత్రణ మండలి ప్రతినిధుల ముందు వినిపించారు. సింగరేణి స్టేజ్-2 ప్రాజెక్టు నుంచి 800 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కొనుగోలు ప్రతిపాదన, పునరుత్పాదక ఇంధన విద్యుత్ కొనుగోలు టెండర్లు, పవన విద్యుత్ సేకరణ, బ్యాటరీ స్టోరేజ్ వ్యవస్థతో కూడిన సౌర విద్యుత్ ప్రాజెక్టులు తదితర అంశాలపై టీజీఈఆర్‌సీ ప్రజల అభిప్రాయాలను స్వీకరించింది.రాష్ట్ర భవిష్యత్ విద్యుత్ అవసరాలు, విద్యుత్ కొనుగోలు విధానాలు, గ్రిడ్ నిర్వహణకు సంబంధించిన పలు కీలక అంశాలపై ఈ బహిరంగ విచారణలో చర్చ జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యుత్ రంగానికి సంబంధించిన వివిధ అంశాలపై ప్రజాభిప్రాయాలను మండలి పరిగణనలోకి తీసుకుంది.





ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల పాత్ర కీలకం

- ఓటరు నమోదుపై డా. సూర్యనారాయణ రెడ్డి అవగాహన

భువనగిరి, నవంబర్ 3 (ప్రజాజ్యోతి)

తెలంగాణలో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ, పీజీ మేనేజ్‌మెంట్ అసోసి యేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రముఖ విద్యావేత్త డా. సూర్యనారాయణ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా





భువనగిరి పట్టణంలోని జాగృతి డిగ్రీ, పీజీ కళాశాలలో అధ్యాప కులు మరియు పట్టభ ద్రులతో సమావేశమై ఓటరు నమోదు ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపట్టభద్రుల సమస్యలు,విద్యావంతుల హక్కులు,ఆకాంక్షలు శాసనమండలిలో ప్రతిబింబించాలంటే ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, అర్హులైన యువత, ఉద్యోగులు,ఉపాధ్యా యులు,నిరుద్యోగ పట్టభద్రులు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. పట్టభద్రుల భాగస్వా మ్యంతో ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జాగృతి డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ సింగనబోయిన మల్లేశం,అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

అకాల మరణం చెందిన రెండు కుటుంబాలను పరామర్శించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కిషన్ నాయక్

- అంగోతు రమేష్ కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం..

లాలు నాయక్ కుటుంబానికి రూ.20 వేల ఆర్థిక సాయం అందజేత

- మృతుల కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా





దేవరకొండ, నవంబర్ 03 (ప్రజా జ్యోతి) :

దేవరకొండ మండల పరిధిలోని రెండు తండాలకు చెందిన అంగోతు రమేష్, నేనావత్ లాలు నాయక్ అకాల మరణం పట్ల బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నేనావత్ కిషన్ నాయక్ తీవ్ర దిగ్భ్రాంతి, సంతాపం వ్యక్తం చేశారు. ఈ విషాద వార్త తెలుసుకున్న ఆయన ఆయా తండాల్లోని మృతుల నివాసాలకు చేరుకుని పార్థివదేహాలకు నివాళులర్పించడంతో పాటు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.మొదట దేవరకొండ మండలం అంగోతు కేశ్యా తండాకు చెందిన అంగోతు రమేష్ కుటుంబాన్ని పరామర్శించిన కిషన్ నాయక్, కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు. కుటుంబ అవసరాలు, అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం తన వంతు సహాయంగా రూ.10,000 ఆర్థిక సాయాన్ని అందజేశారు.అనంతరం కర్నాటిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని మంగ్యా తండాకు చేరుకుని నేనావత్ లాలు నాయక్ (తండ్రి: నేనావత్ వెన్యా నాయక్) పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. బాధిత కుటుంబానికి తక్షణ సహాయంగా రూ.20,000 ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా కిషన్ నాయక్ మాట్లాడుతూ.. ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం మానవతా ధర్మమని, బాధిత కుటుంబాలు అధైర్యపడవద్దని, భవిష్యత్తులోనూ వారికి వ్యక్తిగతంగా, పార్టీ పరంగా అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఆయా తండాల ప్రజలు పాల్గొన్నారు. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని కిషన్ నాయక్ ఆకాంక్షించారు.

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు ప్రభుత్వం కాలయాపన చేస్తే

మరో ఉద్యమం తప్పదు

ఆలేరు నవంబర్ 3 (ప్రజా జ్యోతి)



తెలంగాణఉద్యమకారులకు ఇచ్చిన హామీలు కాలయాపన చేస్తే మరో ఉద్యమ తప్పదని తెలంగాణ ఉద్యమకారుల మండల కో కన్వీనర్, కోశాధికారిలు ఇక్కిరి శ్రీనివాస్, జంపాల శ్రీనివాస్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని క్రాంతి నగర్ ఇక్కిరిశ్రీనివాస్,జంపాల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు కావస్తున్న తెలంగాణ ఉద్యమకారులకు ఇస్తామన్న హామీలను నెరవేర్చకపోవడం శోచనీయమని కమిటీల పేరుతో కాలయాపన చేయడం నీరుగార్చడం సిగ్గుచేటు అన్నారు. ఉద్యమకారులను తక్కువ చూస్తే తెలంగాణ ఉద్యమకారులు మరో ఉద్యమానికి సన్నద్ధం అవుతామని ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు అమర వీరుల త్యాగం ఉద్యమకారుల ధైర్య సాహసాలు వీరోచిత పోరాటాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం చిందించిందని ప్రభుత్వా నికి గుర్తు చేశారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే రాబోయే కాలంలో ఉద్యమకారులు ఏకమై ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని అన్నారు జరగబోయే రెండు ఎమ్మెల్సీ స్థానాలలో మహబూబ్నగర్ నల్లగొండ ఎమ్మెల్సీ అభ్యర్థిని నిలబెడతామని ప్రభుత్వానికి నిరసన తెలియజేస్తూ ఎమ్మెల్సీ పట్టభద్రుల స్థానంలో ఉద్యమకారుల ఏకం చేస్తామని అన్నారు .ఈ కార్యక్రమంలో మలిదశ తెలంగాణ ఉద్యమ నాయకులు ఎర్ర జాన్సన్ మొరిగాడి అశోక్,చెక్క వెంకటేష్,బడుగు జాంగిర్, జింకల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న కుటుంబానికి అంబటి బ్రదర్స్ ఆపన్నహస్తం !

- జవాజి శ్రీనివాస్ కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం

- మానవత్వం చాటుకున్న రామకృష్ణ, సర్పంచ్ శ్రీనివాస్

నాగారం, నవంబరు 03 ప్రజా జ్యోతి.



ఆపదలో ఉన్న వారిని ఆదుకోవ డంలోనే నిజమైన మానవత్వం ఉంటుందని నిరూపించారు అంబటి బ్రదర్స్. నాగారం మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన జవాజి శ్రీనివాస్ ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబం విషాదంలో మునిగిపోయింది. ఈ కష్ట సమయంలో బాధిత కుటుం బానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో అంబటి రామకృష్ణ, గ్రామ సర్పంచ్ అంబటి శ్రీనివాస్ ముందుకొచ్చారు.మంగళవారం ఇద్దరూ కలిసి మృతుడు జవాజి శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.అనంతరం దశదినకర్మ కార్యక్రమ నిర్వహణ ఖర్చుల నిమిత్తం రూ.10,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.కుటుంబ సభ్యులను కోల్పోయి బాధలో ఉన్న సమయంలో ఆర్థికంగా అండగా నిలవడం ద్వారా బాధిత కుటుంబానికి కొంత ఊరట కల్పించారు.కేవలం మాటలకే పరిమితం కాకుండా, అవసరమైన సమయంలో చేతల్లో సహాయం అందించడం అభినందనీయమని గ్రామస్థులు పేర్కొన్నారు.గ్రామంలో ఎవరికి కష్టం వచ్చినా తమ వంతు సహాయం అందించేందుకు ముందుండటం మంచి సామాజిక బాధ్యతకు నిదర్శనమని పలువురు అభిప్రాయపడ్డారు.అంబటి రామకృష్ణ, సర్పంచ్ అంబటి శ్రీనివాస్ చూపిన ఔదార్యాన్ని గ్రామ ప్రజలు అభినందించారు.

దూడల నట్టల నివారణ

ఆలేరు నవంబర్ 3 (ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం టుంగుటూర్ గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో దూడల నట్టల నివారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ జూకంటి అనిల్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి మాట్లాడుతూ, దూడల ఆరోగ్య సంరక్షణలో నట్టల నివారణ మందులు ఎంతో కీలక పాత్ర పోషిస్తాయని, వీటి వల్ల దూడలు ఆరోగ్యంగా ఎదిగి పశుసంపద వృద్ధి చెందుతుందని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో గ్రామానికి చెందిన మొత్తం 89 దూడలకు ఉచితంగా నట్టల నివారణ మందులను వేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భూపల్లి అక్షయ , గ్రామ కార్యదర్శి నరేందర్ , పశువైద్యాధికారి డా. యాకూబ్, నరసింహ , గోపాలమిత్రలు సుధాకర్, శ్రీకాంత్, గోపి, మరియు గ్రామ రైతులు, పశుపోషకులు పాలుగోన్నారు.



చెరువు శిఖంలో అక్రమ నిర్మాణం..

600 మంది మత్స్యకారుల ఉపాధికి ముప్పు!

- నోటీసులు జారీ చేసినా నిలిచిపోని నిర్మాణ పనులు..

అధికారుల తీరుపై మత్స్యకారుల ఆగ్రహం

- చెరువు భూములను పరిరక్షించాలి..

లేదంటే ఆందోళన, ధర్నా: మత్స్యకార సంఘం అధ్యక్షుడు శీలం నాగేంద్రబాబు.....

అనంతగిరి, నవంబర్ 3 (ప్రజాజ్యోతి):

కోదాడ పెద్ద చెరువు పరిధిలోని శిఖం భూమిలో అక్రమంగా భవన నిర్మాణం చేపడుతున్నారని, దీనివల్ల చెరువుపై ఆధారపడి జీవిస్తున్న సుమారు 600 మంది మత్స్యకారుల జీవనోపాధికి ముప్పు ఏర్పడుతోందని మత్స్యకార సంఘం అధ్యక్షుడు శీలం నాగేంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతగిరి మండలంలోని ఖానాపురం గ్రామ శివారులో ఈ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని ఆయన ఆరోపించారు.చెరువులపై ఆధారపడి జీవించే మత్స్యకారులకు చేపల వేటే ప్రధాన జీవనాధారమని, ఇలాంటి పరిస్థితుల్లో చెరువు శిఖం భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపట్టడం వల్ల భవిష్యత్తులో తమ ఉపాధి దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన చెరువు భూములను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని పేర్కొన్నారు.

నోటీసులు ఇచ్చినా ఆగని నిర్మాణ పనులు

సదరు నిర్మాణానికి సంబంధించి రెవెన్యూ, ఎన్ఎస్పీ, గ్రామపంచాయతీ అధికారులు ఇప్పటికే నోటీసులు జారీ చేసినప్పటికీ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని నాగేంద్రబాబు ఆరోపించారు. అధికారులు నోటీసులు ఇచ్చిన తర్వాత కూడా పనులు నిలిపివేయకుండా గేట్లు మూసివేసి నిర్మాణం చేపడుతున్నారని తెలిపారు. నోటీసులు జారీ చేయడంతోనే బాధ్యత ముగిసినట్లు భావించకుండా, క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్మాణ పనులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.



మత్స్యకారుల ఉపాధిని కాపాడాలి

కోదాడ పెద్ద చెరువు శిఖం భూములను పరిరక్షించడంతో పాటు, ఆ చెరువుపై ఆధారపడిన సుమారు 600 మంది మత్స్యకారుల జీవనోపాధిని కాపాడాలని ఆయన అధికారులను డిమాండ్ చేశారు. అక్రమ నిర్మాణాలపై సమగ్ర విచారణ చేపట్టి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు.అధికారులు వెంటనే స్పందించి నిర్మాణ పనులను పరిశీలించి తగిన చర్యలు తీసుకోకపోతే మత్స్యకార సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు, ధర్నా చేపడతామని శీలం నాగేంద్రబాబు హెచ్చరించారు.

ఇక మిగిలింది మూడు రోజులే... పట్టభద్రుల ఓటు నమోదు ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

ఎమ్మెల్సీ ఎన్నికల్లో సర్వోత్తమ్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- సమీక్ష సమావేశం లో ఎమ్మెల్యే బి ఎల్ ఆర్







మిర్యాలగూడ, నవంబర్ 03,(ప్రజాజ్యోతి):

నూతన పట్టభద్రుల ఓటు నమోదుకు ఇక మిగిలింది మూడు రోజులేనని ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేసి అర్హులైన ప్రతి ఒక్క పట్టభద్రున్ని ఓటరుగా నమోదు చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులను కోరారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఎమ్మెల్యే ఆధ్వర్యం లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియ పై నియోజకవర్గంలోని సర్పంచులు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి వీడియో కాల్ ద్వారా టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ , డీసీసీ అధ్యక్షుడు పున్నా కైలాష్ నేతలి గారు హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు...ఈ సందర్భంగా పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టి, రాబోయే మూడు రోజుల్లో యుద్ధ ప్రాతిపదికన నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేయాలని నాయకులు, ప్రజాప్రతినిధులకు పిలుపునిచ్చారు. ..అర్హులైన ప్రతి పట్టభద్రుడికి ఓటు హక్కు కల్పించేలా గ్రామాలు, పట్టణాల్లో విస్తృతంగా అవగాహన కల్పిస్తూ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మిర్యాలగూడ నియోజకవర్గం నుంచి అత్యధిక ఓట్లు సాధించి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించేలా ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

నియోజకవర్గం లో పలు అభివృద్ధి పనులకు మంత్రులచే శంకుస్థాపన :-

ఈ నెల 6 న మిర్యాలగూడ నియోజకవర్గంలో రాష్ట్ర మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ , నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లు పర్యటించనున్నారని ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ తెలిపారు.ఈ పర్యటనలో భాగంగా నియోజకవర్గంలో పలు అభివృద్ధికార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయనున్నట్లు వెల్లడించారు.రాబోయే రెండేళ్లలో మిర్యాలగూడ నియోజకవర్గ రూపురేఖలు మార్చేలా అభివృద్ధికార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి కాంగ్రెస్ నాయకుడు, ప్రజాప్రతినిధి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్త లు అంకితభావంతో పనిచేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు.ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ, నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా సమష్టిగా కృషి చేయాలని సూచించారు. మంత్రుల పర్యటన విజయవంతం చేసేందుకు కలిసికట్టుగా పని చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ధీరావత్ కోటియా నాయక్

మిర్యాలగూడ, నవంబర్ 03,(ప్రజాజ్యోతి):



గిరిజన విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడి గా మిర్యాలగూడ మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన ధీరావత్ కోటియా నాయక్ నియామకం అయ్యారు.సోమవారం వరంగల్ లోని హరిత కాకతీయ హోటల్ వేదికగా జరిగిన సమావేశంలో జీవీఎస్ జాతీయ అధ్యక్షుడు వెంకట్ బంజారా,రాష్ట్ర అధ్యక్షుడు మూడు బాలాజీ నాయక్ చేతుల మీదగా నియమక పత్రాలు స్వీకరించడం జరిగిందని కోటియా నాయక్ తెలిపారు. మంగళవారం మిర్యాలగూడ పట్టణంలో కోటియా నాయకులు పలువురు విద్యార్థి సంఘం నాయకులు అభినందనలు తెలిపి, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కోటియా మాట్లాడుతూ ఫిబ్రవరి 15 నాడు సద్గురు శ్రీ సంత సేవాలాల్ మహారాజ్ జయంతి రోజున ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించాలని,అదేవిధంగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రీయంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని,హాస్టల్ విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గిరిజన విద్యార్థుల అభివృద్ధి కోసంగిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జీవిఎ స్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు లావురి రవీందర్ నాయక్ , ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇస్లావత్ సైదా నాయక్ తదితరులు ఉన్నారు.

నీటి పొదుపే.. భావితరాలకు భరోసా!

- నీటి వృథాను అరికట్టి భూగర్భ జలాలను పెంపొందించాలి

- ప్రతి ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి

- మున్సిపల్ కమిషనర్ కే. రవీందర్ రెడ్డి

హాలియా,నవంబర్ 3 (ప్రజా జ్యోతి)

ఎల్‌నినో ప్రభావంతో రానున్న రోజుల్లో నీటి ఎద్దడి పరిస్థితులు తలెత్తే అవకాశాలు ఉన్న నేపథ్యంలో,నీటి వనరుల సంరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని హాలియా మున్సిపల్ కమిషనర్ కే.రవీందర్ రెడ్డి పిలుపునిచ్చారు.నీటి పొదుపు, వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపుపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు మంగళవారం హాలియా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ భవిష్యత్తులో తాగునీటి కొరతను నివారించడంతో పాటు భూగర్భ జలమట్టాలను పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ నీటి సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. వర్షపు నీటిని వృథాగా బయటకు వెళ్లనివ్వకుండా ఒడిసిపట్టి భూమిలోకి ఇంకేలా చర్యలు తీసుకోవడం ద్వారా భూగర్భ జలాలను గణనీయంగా పెంపొందించుకోవచ్చని తెలిపారు.ఇందుకోసం ప్రతి ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని ప్రజలకు సూచించారు.అలాగే ఇళ్లలోని నీటి కుళాయిలు,పైపులైన్ల వద్ద ఏర్పడే లీకేజీలను ఎప్పటికప్పుడు గుర్తించి వెంటనే మరమ్మతులు చేయించుకోవాలని కోరారు.ప్రతి నీటి బొట్టును విలువైన వనరుగా భావించి తాగునీరు వృథా కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,అవసరమైన మేరకే నీటిని వినియోగిస్తూ పొదుపు చర్యలు పాటించాలని సూచించారు.నీటి వనరుల పరిరక్షణ కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని,ప్రతి



పౌరుడి సామాజిక బాధ్యత అని కమిషనర్ స్పష్టం చేశారు. ప్రస్తుత తరంలో ప్రతి ఒక్కరూ నీటి సంరక్షణకు కృషి చేస్తేనే భావితరాలకు సమృద్ధిగా నీటి వనరులను అందించగలమని పేర్కొన్నారు.నీటిని పొదుపు చేయడం,వర్షపు నీటిని సంరక్షించడం ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో భాగం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో 2వ వార్డు కౌన్సిలర్ సలహాదారు నకిరేకంటి సైదులు,వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లు,ప్రజలు పాల్గొన్నారు.

అద్వాన్నంగా సూర్యాపేట--భీమవరం రహదారి అడుగడుగునా ప్రమాదాలు తక్షణమే రహదారిని నిర్మించి ప్రజల ప్రాణాలను కాపాడాలి

- సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు రెముడాల పరుశురాములు డిమాండ్

మిర్యాలగూడ, నవంబర్, 03,(ప్రజాజ్యోతి):

వేములపల్లి మండలం లోని సూర్యాపేట--భీమవరం రహదారి అధ్వానంగా మారి ప్రజల ప్రాణాలకు ముప్పుగా పరిణమించినా పాలకులు, అధికారులు పట్టించుకోకపోవడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు రెముడాల పరుశు రాములు ఆగ్రహం వ్యక్తం చేశారు. రహదారి దుస్థితిపై మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా కేంద్రం తోపాటు మూడు నియోజకవర్గాలతో అనుసంధానించే



కీలకమైన ఈ రహదారిపై నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయని, అయినప్పటికీ రహదారి మరమ్మతులు, పునర్నిర్మాణంపై పాలకులు కనీస శ్రద్ధ చూపకపోవడం దారుణమని మండిపడ్డారు. గుంతలమయంగా మారిన రహదారిపై ప్రయాణించాలంటే వాహనదారులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్ అండ్ బీ శాఖ మంత్రి ఇదే జిల్లాకు చెందిన వారై ఉండి కూడా జిల్లాలోని ప్రధాన రహదారుల దుస్థితిని పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రజల ప్రాణాల కంటే పాలకులకు రాజకీయ





ప్రయోజనాలే ముఖ్యమయ్యాయాన్నారు. ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయిన తర్వాతే స్పందిస్తారా అంటూ నిలదీశారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి సూర్యాపేట--భీమవరం రహదారిని నాణ్యతా ప్రమాణాలతో నిర్మించి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. నిర్లక్ష్యాన్ని కొనసాగిస్తే సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు, ప్రజా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కందుల నాగిరెడ్డి, పెంటమల్ల సుకన్య , శీలం సైదులు, తదితరులు పాల్గొన్నారు.

రైతన్నల గళం వినిపిద్దాం.. నల్లగొండ సభను విజయవంతం చేద్దాం

- రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎం.డి. జహంగీర్ పిలుపు

భూదాన్ పోచంపల్లి, నవంబర్ 3 (ప్రజాజ్యోతి):

ఈ నెల 15న నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించే అఖిల భారత రైతు సంఘం 36వ జాతీయ మహాసభల బహిరంగ సభను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎం.డి. జహంగీర్ పిలుపునిచ్చారు.మంగళవారం భూదాన్ పోచంపల్లి మండలంలోని జగత్‌పల్లి గ్రామంలో మహాసభల విజయవంతం కోసం నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, విత్తనాలు, ఎరువుల సబ్సిడీలు కొనసాగించాలని, విద్యుత్ ప్రైవేటీకరణను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. రైతాంగ సమస్యలపై చర్చించి భవిష్యత్తు ఉద్యమాలకు కార్యాచరణ రూపొందించేందుకు ఈ మహాసభలు వేదిక కానున్నాయని తెలిపారు. ఈ నెల 15న జరిగే బహిరంగ సభకు రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కూలీలు, వృత్తిదారులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ, రైతు సంఘం నాయకులు గూడూరు అంజిరెడ్డి, కోట రామచంద్రారెడ్డి, గూడూరు బుచ్చిరెడ్డి, సీఐటీయూ మండల కన్వీనర్ మంచాల మధు, ప్రసాదం విష్ణు తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి కృషి - ఎడిఇ కె.శ్రీకాంత్

రామన్నపేట నవంబర్ 3 (ప్రజా జ్యోతి)

మన తెలంగాణ/రామన్నపేట: విద్యుత్ వినియోగదారులకు సమస్యలు లేకుండా మెరుగైన సేవలు అందించ డానికి కృషి చేస్తున్నామని విద్యుత్ శాఖ ఏడీఈ. కె.శ్రీ కాంత్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సబ్ డివిజన్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన విద్యుత్ వినియోగదారుల దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులు వ్యవసాయ బావులవద్ద విద్యుత్ వినియోగ సామర్థ్యం పెంపు కోసం ఐఎస్ఐ ప్రమాణాలు కలిగిన పంపు సెట్లు,కెపాసిటర్లను వాడాలని సూచించారు. వినియోగదారులు విద్యుత్ పొదుపుగా వాడుకోవాలని, విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్య క్రమంలో ఏఈలు యం కోటేశ్వర్‌రావు, జె.నరసింహ, ఏఏవో డి. మోతీరాం, సిబ్బంది యం నటరాజ్, కే.శ్రీనివాస్ రెడ్డి, కే . శ్రీనివాస్, కె.స్వాతి, ఎండి అస్లామ్ తదితరులు పాల్గొ న్నారు.



విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కారానికై

హామీ విద్యుత్ ఎస్ -ఈ

భువనగిరి, నవంబర్ 2 (ప్రజాజ్యోతి)

భువనగిరి పట్టణం లొ విద్యుత్ కార్యాలయం లొ విద్యుత్ వినియోగదారుల దినోత్సవం నిర్వహించడం జరిగింది.కాలనీ వాసులు మరియు వినియోగ దారుల,నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించిన ఎస్ ఈ ప్రత్యేకంగా చర్యలు తీసుకోను న్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా వచ్చిన ఫిర్యాదులను ఉద్దేశించి ఎస్ ఈ మాట్లాడుతు బిల్లింగ్ సంబంధిత సమస్యలు అధిక,విద్యుత్ బిల్లులు,మీటర్ రీడింగ్‌లో తేడాలు,బిల్లుల సవరణ మరియు ఇతర బిల్లింగ్ సమస్య లను, పరిష్కరించాలని వినియోగ దారులు కోరారని అదే విధంగా, పాత ఇనుప విద్యుత్ స్తంభాల మార్పిడి: కొన్ని ప్రాంతాల్లో ఉన్న పాత ఐరన్ పోల్స్ దెబ్బతినడం లేదా,శిథిలావస్థకు చేరుకోవడం వల్ల వాటిని తొలగించి కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందని అన్నారు.సీతానగర్‌లో కొత్త విద్యుత్ లైన్ ఏర్పాటు,సీతానగర్ ప్రాంతంలో విద్యుత్ సరఫరా మెరుగుపరచడానికి అవసరమైన కొత్త విద్యుత్ లైన్ ఏర్పాటు చేయాలని వినియోగదారులు విజ్ఞప్తి చేశారని అలాగే పహా డినగర్‌లో 33 కేవి,విద్యుత్ లైన్



మార్పు,పహాడినగర్ ప్రాంతంలో నివాస గృహాల మీదుగా వెళ్తున్న 33 కేవి,విద్యుత్ లైన్‌ను అక్కడి నుంచి తొలగించి, ప్రజలకు భద్రత కలిగే విధంగా ప్రత్యామ్నాయ మార్గంలోకి మార్చాలని కోరడం జరిగిందని తెలిపారు.బిల్లింగ్ సమస్యలను సంబంధిత రికార్డులు, మీటర్ రీడింగ్ మరియు బిల్లింగ్ వివరాల ఆధారంగా పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పై సమస్యలను గుర్తించి పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.ఈ



కార్యక్రమం లొ వివిధ వార్డుల కౌన్సిలర్లు నాయకులు సామాన్య ప్రజలు అదే విధంగా విద్యుత్ శాఖ అధికారులు ఎస్. వెంకటేశ్వర్లు డి.ఈ.ఆపరేషన్,భువనగిరి.పి.రవీందర్ ఏ.డి.ఈ.ఆపరేషన్ టి.ఎస్. సుధీర్ డి.ఈ., టెక్నికల్ ఉ కమర్షియల్.పి. సాయికృష్ణ ఏ.ఈ. ఆపరేషన్,భువనగిరి టౌన్.ఎస్. వెంకటేశ్వర్లు ఏ.ఈ., ఆపరేషన్, భువనగిరి రూరల్.తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండలో జరిగే రైతుసంఘం ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేయలి

- సీపీఐ(ఎం) నాయకుడు కల్లూరి మల్లేశం పిలుపు

ఆలేరు నవంబర్ 3 (ప్రజా జ్యోతి)

నవంబర్ 15 నుండి 18 వరకు నల్లగొండ జిల్లా కేంద్రంలో జరగనున్న అఖిల భారత కిసాన్ సభ 36వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని రైతులకు ,ప్రజలకు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం పిలుపునిచ్చారు.మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం పటేల్‌గూడెం గ్రామంలో రైతు మహాసభల విజయవంతం కోరుతూ నిర్వహించిన కరపత్ర ప్రచారంలో ఆయన పాల్గొన్నారు.?ఈ సందర్భంగా కల్లూరి మల్లేశం మాట్లాడుతూ.పటేల్‌గూడెంలో అనేక మంది రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మహాసభల నిర్వహణ కోసం విరివిగా విరాళాలు అందించారని, ఇదే రీతిలో అన్ని గ్రామాల రైతాంగం స్పందించాలని కోరారు. రైతు పంటకు గిట్టు బాటు ధర కోసం, స్వామినాథన్ కమిషన్



సిఫార్సులు అమలు డిమాండ్ చేస్తూ నవంబర్ 15న నల్లగొండలో లక్ష మందితో నిర్వహించబోయే భారీ బహిరంగ సభకు రైతులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. రైతులు పండించిన పంటలకు సరైన మద్దతు ధర, మార్కెట్ సౌకర్యం కల్పించకుండా "రైతును రాజును చేస్తాం" అని ఎన్నికల ముందు ఇచ్చే వాగ్దానాలకే ప్రభుత్వాలు పరిమితమవుతున్నాయని విమర్శించారు. రైతుల చేతుల్లోని భూములను గుంజి కార్పొరేట్లకు అప్పజెప్పేలా మోడీ ప్రభుత్వం తెచ్చిన నల్ల చట్టాలపై దేశవ్యాప్తంగా రైతాంగం పోరాడి గుణపాఠం చెప్పిందని గుర్తు చేశారు.అయిన నేటికి అనేక అంశాలలో ప్రభుత్వ విధానాల్లో మార్పు రాలేదని, అందుకే రైతులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు.?ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు, పటేల్‌గూడెం గ్రామ శాఖ కార్యదర్శి పిక్క గణేష్, పార్టీ నాయకులు గ్యార భాస్కర్, పొన్నాల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

- కల్లూరి రామచంద్ర రెడ్డి

ఆలేరు నవంబర్ 3 (ప్రజా జ్యోతి)

ఆలేరు నియోజకవర్గంలోని నిరుద్యోగులు, ఉద్యోగులు, విద్యావంతులు, మేధావులు మరియు అర్హులైన పట్టభద్రులందరూ నల్గొండ--ఖమ్మం--వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పట్టభద్రుల సమస్యలు, నిరుద్యోగుల హక్కులు, విద్యావంతుల గొంతుకను





ప్రజాస్వామ్య వేదికపై వినిపించేందుకు ఓటు హక్కు ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకొని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వామి కావాలని కోరారు.ఈ అవకాశాన్ని అర్హులైన పట్టభద్రులందరూ వినియోగించుకోవాలని, ఓటరు నమోదు ప్రక్రియపై తమ పరిధిలోని వారికి కూడా అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం పార్టీ టౌన్ ప్రెసిడెంట్ పుట్ట మల్లేష్ గౌడ్, మండల సెక్రెటరీ జనరల్ రచ్చ రామ్ నరసయ్య, పట్టణ సెక్రటరీ జనరల్ కుండే సంపత్, మాజీ జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ ఆడెపు బాలస్వామి మాజీ కౌన్సిలర్ బేతి రాములు. మాజీ కౌన్సిలర్ రాయపురం నరసింహులు మాజీ వార్డు సభ్యులు జింకల రామకృష్ణ యాదవ్ మాజీ సర్పంచ్ గిరిరాజు వెంకటయ్య నాగరాజు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్ సమస్యపై డీఈఓ పరిశీలన

త్వరిత పరిష్కారానికి మున్సిపల్ కమిషనర్‌తో చర్చ

భూదాన్ పోచంపల్లి, నవంబర్ 3 (ప్రజాజ్యోతి):

మండలంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల సమీపంలో ఉన్న డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారానికి జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాధికారి భిక్షపతి మంగళవారం పాఠశాలను సందర్శించి డంపింగ్ యార్డ్ సమస్యను పరిశీలించారు.సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్‌తో ఫోన్ ద్వారా మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి డంపింగ్ యార్డ్ కారణంగా ఎదురవుతున్న ఇబ్బందుల గురించి వివరాలు తెలుసుకున్నారు.విద్యార్థుల ఆరోగ్యం, పాఠశాల పరిసరాల పరిశుభ్రత దృష్ట్యా సమస్యను త్వరితగతిన పరిష్కరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ప్రభాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నవీన్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



నట్టల నివారణ కార్యక్రమం ను సద్వినియోగం చేసుకోవాలి

రామన్నపేట, నవంబర్ 3 (ప్రజా జ్యోతి)

రైతులు ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత నట్టల నివారణ మందుల కార్యక్రమంలో సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ ఇడెం రాధా శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలంలోని వెల్లంకి గ్రామంలో పాడి ఆవు దూడలు మరియు గేదె దూడలకు ఉచిత నట్టల నివారణ కార్యక్రమం ను ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఈడెం రాధా శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ డీవార్మింగ్ కార్యక్రమం ద్వారా దూడలలో పెరుగుదల, ఆరోగ్యం మెరుగుపడుతుందని, కావున గ్రామంలోని పాడి రైతులందరూ ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి డా. సుభాషిని, గోపాల మిత్ర మల్లేష్, రైతులు చలమల్ల పెంటా రెడ్డి, గట్టు బాల్ రెడ్డి, తదితర రైతులు పాల్గొన్నారు.



'మీ టికెట్' యాప్ ప్రారంభం

ఇక క్యూలో నిలబడవలసిన పనిలేదు..

డిప్యూటీ ఆర్ఎం నర్సింహా.

నల్లగొండ అక్టోబర్ 3. (ప్రజా జ్యోతి ప్రతినిధి)



ఆర్టీసీ ప్రయాణికులకు మరింత మెరుగైన, వేగవంతమైన సేవలు అందించేందుకు మీ టికెట్ యాప్ ను తీసుకొచ్చామని నల్గొండ డిప్యూటీ ఆర్ఎం నర్సింహాతెలిపారు.. నల్గొండ బస్టాండ్ ఆవరణలో మీ టికెట్ యాప్ ను డిప్యూటీ ఆర్ ఎం నర్సింహా ప్రారంభించారు. ఈ యాప్ ద్వారా నల్గొండ నుంచి హైదరాబాద్ (దిల్ సుఖ్ నగర్) మార్గంలో ప్రయాణించే ప్రయాణికులు బస్టాండ్ లో క్యూ లైన్లలో నిలబడాల్సిన అవసరం లేకుండా సులభంగా ఆన్ లైన్ లోనే టికెట్ బుక్ చేసుకోవచ్చన్నారు.ప్రయాణికులు బస్సులో లేదా డిపోలో క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి మీ టికెట్ యాప్ ను డౌన్ లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. యాప్ లో ప్రయాణ వివరాలు నమోదు చేసి ఆన్ లైన్ చెల్లింపు పూర్తి చేయగానే డిజిటల్ టికెట్ లభిస్తుందన్నారు. ప్రయాణ సమయంలో ఆ టికెట్ ను డ్రైవర్ కు చూపించి సులభంగా ప్రయాణించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ డిపో మేనేజర్ మేరీ లావణ్య,అసిస్టెంట్ మేనేజర్ ఎం.హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

అతిథి ప్రత్యేక విద్యా బోధకుల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం నేరడుగొమ్ము విద్యాధికారి

దేవరకొండ, నవంబర్ 03, (ప్రజా జ్యోతి) :



నేరడుగొమ్ము మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో తాత్కాలిక ప్రాతిపదికన అతిథి ప్రత్యేక అవసరాల విద్యా బోధకుల (సిడబ్ల్యూఎస్ఎన్ -- చిల్డ్రన్ విత్ స్పెషల్ నీడ్స్) పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి ఒక ప్రకటనలో తెలిపారు.నవంబర్ నుంచి మార్చి 2027 వరకు ఐదు నెలల పాటు తాత్కాలికంగా విధులు నిర్వహించేందుకు నెలకు రూ.16,500 గౌరవ వేతనం చెల్లించనున్నట్లు పేర్కొన్నారు. డిగ్రీతో పాటు ప్రత్యేక విద్యలో బీఈడీ, జనరల్ బీఈడీతో పాటు ప్రత్యేక విద్యలో పీజీ ప్రొఫెషనల్ లేదా డిప్లొమా అర్హతలు కలిగిన వారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. మానసిక వైకల్యం, బహుళ వైకల్యం, చలన వైకల్యం, మస్తిష్క పక్షవాతం, దృష్టిలోపం, వినికిడి లోపం వంటి విభాగాల్లో ప్రత్యేక శిక్షణ అర్హతలు కలిగిన అభ్యర్థులు కూడా అర్హులని వివరించారు.స్థానిక గ్రామం లేదా మండలానికి చెందిన అభ్యర్థులకు మెరిట్ ప్రాతిపదికన ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రత్యేక విద్యా బోధనలో అనుభవం ఉన్న వారికి అదనపు ప్రాధాన్యత ఉంటుందని వెల్లడించారు.ఎంపికైన అభ్యర్థులు వారికి కేటాయించిన భవిత కేంద్రం లేదా పాఠశాలలో విధులు నిర్వహిస్తూ ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు వారి అవసరాలకు అనుగుణంగా విద్యా సేవలు అందించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు నేరడుగొమ్ము ఆదర్శ పాఠశాల అండ్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌కు స్వయంగా దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. దరఖాస్తుతో పాటు ఎస్ఎస్సీ, ఇతర విద్యార్హతల ధ్రువపత్రాలు, ఆర్సీఐ రిజిస్ట్రేషన్, స్థానికత, నివాస ధ్రువపత్రాలతో పాటు అవసరమైన ఇతర ధ్రువపత్రాల జిరాక్స్ ప్రతులను జత చేయాలని కోరారు.నవంబర్ 5వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా దరఖాస్తులు సమర్పించాలి. గడువు ముగిసిన తర్వాత అందిన దరఖాస్తులను స్వీకరించబోమని స్పష్టం చేశారు. నియామకానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీ అభ్యర్థుల ధ్రువపత్రాలు, ఆర్సీఐ రిజిస్ట్రేషన్‌ను పరిశీలించిన అనంతరం అర్హులైన వారిని ఎంపిక చేయనున్నట్లు మండల విద్యాధికారి తెలిపారు.

పెన్ పహాడ్ డిప్యూటీ తాసిల్దారుగా బి సతీష్

పెన్ పహాడ్ నవంబర్ 3 ప్రజాజ్యోతి):



పెన్ పహాడ్ మండల డిప్యూటీ తాసిల్దారుగా బొమ్మ కంటి సతీష్ బాధ్యతలు స్వీకరించినారు డిప్యూటీ తాసిల్దారిగా జాజిరెడ్డిగూడెం పర్మినెంట్ పోస్ట్ నుండి డిప్యూటేషన్ పై పెన్ పహాడ్ మండలానికి నయా తాసిల్దారుగా విచ్చేసినారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాసిల్దార్ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల యొక్క సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు తాసిల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఆయన అన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు పొనుగోడు విద్యార్థి ఎంపిక

- 5.58 మీటర్ల దూరం నమోదు..

కోచ్ పీడీ రాంప్రసాద్ శిక్షణలో ప్రతిభ

గరిదేపల్లి,నవంబర్ 03(ప్రజా జ్యోతి):

అథ్లెటిక్స్ పోటీల్లో పొనుగోడు జెడ్పీహెచ్ఎస్ విద్యార్థి కొండల చరణ్ ప్రతిభ చాటాడు.ఈ నెల 30న సూర్యాపే టలోని ఎస్వీ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో లాంగ్‌జంప్ విభాగంలో 5.58 మీటర్ల దూరం నమోదు చేసి ప్రథమ స్థానం సాధించాడు.దీంతో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు.నవం బర్ 4న ఖమ్మం జిల్లాలో జరగనున్న రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో చరణ్ పాల్గొననున్నాడు.ఈ సందర్భంగా విద్యార్థికి శిక్షణ అందించిన పీడీ రాంప్రసాద్ చరణ్‌ను అభినందించారు. నిరంతర సాధన,క్రమశిక్షణతో రాష్ట్ర స్థాయిలోనూ ఉత్తమ ప్రతిభ కనబరచా లని ఆకాంక్షిం చారు.విద్యార్థి విజయాని కి కోచ్ రాంప్రసాద్ అందించిన శిక్షణ, ప్రోత్సాహం తోడ్పడ్డాయని పలువురు పేర్కొన్నారు.చరణ్ విజయంపై గ్రామ సర్పంచ్ కటికం వేణు,తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు,గ్రామ యువత,గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.



అనారోగ్యంతో లైన్మెన్ గురువయ్య మృతి

పెన్ పహాడ్ నవంబర్ 3 (ప్రజా జ్యోతి):

మండల పరిధిలోని చీదేళ్ల గ్రామానికి చెందిన వేల్పుల గురవయ్య దుపహడ్ గ్రామంలో విద్యుత్ శాఖలో లైన్మెన్ గా విధులు నిర్వహిస్తున్నారు గురవయ్య కిడ్నీ సమస్యతో కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం ఉదయం 6:00 గంటల సమయంలో అకాల మరణం. చెందినారు. మృతుని కుటుంబ సభ్యులకు గ్రామస్తులు బంధుమిత్రులు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.



శంకుస్థాపనకె పరిమితమైన మాడుగులపల్లి నుండి తిప్పలమ్మ గూడెం రోడ్డు చెట్లు తొలగించి చేతులు దులుపుకున్న కాంట్రాక్టర్



మాడుగులపల్లి నల్గొండ నవంబర్ 3: ప్రజా జ్యోతి

ప్రజా సమస్యలు వేగంగా పరిష్కరిస్తామని మౌలిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం క్షేత్రస్థాయిలో పనులను పూర్తి చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం వ్యవహరిస్తుందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మడుగులపల్లి మండల కేంద్రం నుండి వయా చెరువుపల్లి దాచారం తిప్పలమ్మ గూడెం క్రాస్ రోడ్డు వరకు రహదారి విస్తరణ పనుల కోసం రోడ్డు రవాణా శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శంకుస్థాపన చేసి దాదాపు రెండు నెలలు గడుస్తున్న పనుల్లో ఎలాంటి పురోగతి లేకపోవడం స్థానిక ప్రజలల్లో వాహనదారుల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సుమారు 35 కోట్లు భారీ అంచనా వ్యాయామంతో ఈ విస్తరణ పనులు శంకుస్థాపన చేశారు సెప్టెంబర్ 17న ఎంతో ఆర్భాటంగా భూమి పూజ నిర్వహించి



పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని ప్రకటనలు చేసారు. అయితే శంకుస్థాపన చేసి రెండు నెలలుగా అవుతున్న రోడ్డు ఇరువైపులో ఉన్న చెట్లను రెండు కిలోమీటర్ల మేరకు తొలగించడానికె పరిమితమయ్యారు తప్ప ఎలాంటి పురోగతి సాధించలేదు. అందుకు ప్రభుత్వ నిర్లక్ష్యమా కాంట్రాక్టర్లు నిర్లక్ష్యంపై ప్రజల మండి పడుతున్నారు శంకుస్థాపన ల పేరుతో ఫోటోలకు ఫోజులు ఇవ్వడం తప్ప కాంట్రాక్టర్లు పనులు వేగవంతం చేయకపోవడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. చెరువుపల్లి దాసారం తిప్పలమ్మ గూడెం వరుస గ్రామాల ప్రజలు విమర్శిస్తున్నారు. పండగ ముందు చెట్లు తొలగించి ఇప్పుడు పట్టించుకునే నాధుడు లేడు అని స్థానికుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు కేవలం శంకుస్థాపనకే పరిమితం చేయకుండా తక్షణమే నిధులు విడుదల చేసి మాడుగులపల్లి చెరువుపల్లి తిప్పలమ్మగూడం రహదారి విస్తరణ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ప్రాంతం ప్రజలు డిమాండ్ చేస్తున్నారు అసలే వర్షాకాలం రోడ్లు గుంతలు గుంతలుగా మారి వర్షపు నీరు గుంతల్లో చేరి గుంతలు కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని గ్రామస్తులు వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇంకుడు గుంతలతో భూగర్భ జలాలకు పునరుజ్జీవం

చిట్యాల నవంబర్ 03 (ప్రజా జ్యోతి);

చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో భూగర్భ జలాల పెంపునకు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 10 అడుగుల పొడవు, 10 అడుగుల వెడల్పు గల ఇంకుడు గుంతను సర్పంచ్ కాటం వెంకటేశం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.వర్షపు నీటిని ఒడిసిపట్టి భూమిలోకి ఇంకించడమే లక్ష్యంగా ఈ గుంతను రూపొందించారు. బావుల వద్ద ఇలాంటి గుంతలు తవ్వడం వల్ల నీటి ఎద్దడికి చెక్ పెట్టవచ్చని, పడిన ప్రతి చినుకును సద్వినియోగం చేసుకోవచ్చని సర్పంచ్ పేర్కొన్నారు.నిల్వ ఉన్న నీటితో కూరగాయల సాగు, చేపల పెంపకం చేపట్టి అదనపు ఆదాయం పొందవచ్చన్నారు.మహిళా సంఘ సభ్యులైన రైతులకు పశువుల షెడ్డు, రెండు గేదెల పంపిణీకి ప్రభుత్వం చేయూతనిస్తుందని, ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని సూచించారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఓర్సు సైదులు, వార్డు సభ్యులు యాదయ్య, చేకూరి గణేష్, ఫీల్డ్ అసిస్టెంట్ చేకూరి మల్లేష్, రైతు కూలీలు పాల్గొన్నారు.



రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన ఆదర్శ పాఠశాల విద్యార్థులు

దేవరకొండ, నవంబర్ 03, (ప్రజా జ్యోతి) :

నేరడుగొమ్ము మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికై పాఠశాలకు, నల్గొండ జిల్లాకు గర్వకారణంగా నిలిచారు.నల్గొండలోని మేకల అభినవ్ స్టేడియంలో నిర్వహించిన కబడ్డీ ఎంపిక పోటీల్లో అండర్-19 విభాగంలో ప్రతిభ కనబరిచిన బాలుర విభాగం నుంచి ఎన్. అఖిల్, బాలికల విభాగం నుంచి కే. చందన రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.ప్రతిభ,పట్టుదల, కఠోర సాధనతో రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ కొటేష్, పీడీ శ్రీను నాయక్‌తో పాటు ఉపాధ్యాయులు అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.క్రీడల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, జట్టుస్ఫూర్తి పెంపొందుతాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి ఆదర్శ పాఠశాలకు, నల్గొండ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ ఎంపికైన విద్యార్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కొటేష్, పీడీ శ్రీను నాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



మురుసు తుఫాను బీభత్సం.. నేలకొరిగిన వరి పంటలు

అన్నదాతలను ప్రభుత్వం ఆదుకోవాలి

మఠంపల్లి, నవంబర్ 3 (ప్రజా జ్యోతి)

మురుసు తుఫాను ప్రభావంతో మఠంపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో వరి పంటలు నేలమట్టమై రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది.చేతికొచ్చే దశలో ఉన్న వరి పంటలు గాలులు, వర్షాల ధాటికి నేలకొరగడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే సాగు పెట్టుబడులతో ఇబ్బందులు పడుతున్న రైతులకు ఈ నష్టం మరింత భారంగా మారింది. ప్రభుత్వం వెంటనే క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని పరిశీలించి, నష్టపోయిన రైతులకు తగిన పరిహారం అందించి ఆదుకోవాలని మండల వ్యాప్తంగా రైతులు కోరుతున్నారు.



నీటి లభ్యతను బట్టి పంటలు సేద్యం చేసుకోవాలి

వ్యవసాయ విస్తరణ శాస్త్రవేత్త డి నరేష్



పెన్ పహాడ్ నవంబర్ 3 ప్రజాజ్యోతి):

మండల పరిధిలో అన్నారం బ్రిడ్జి గ్రామము లో రైతులకు నిర్వహించిన ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్ర వ్యవసాయ విస్తరణ శాస్త్రవేత్త డా. డి.నరేష్ మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు యాసంగి పంటల ప్రణాళికను ముందుగానే సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఎల్ నినో ప్రభావం కారణంగా వర్షపాతం సాధారణం కంటే తక్కువగా నమోదయ్యే పరిస్థితులు ఏర్పడితే భూగర్భ జలాలపై మరింత ఒత్తిడి పెరిగేవకాశం ఉందని తెలిపారు కాబట్టి నీటి లభ్యతను బట్టి పంటలను ఎంపిక చేసుకోవాలని నీటి వనరులు పరిమితంగా ఉన్న రైతులు వరికి బదులుగా ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు అందువల్ల నీటి వనరులను సంరక్షించడంతో పాటు సాగు ఖర్చులను తగ్గించుకునేందుకు పెసర, మినుము, బొబ్బెర, శనగ వేరుశనగ, వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. పంట అవశేషాలను సద్వినియోగం చేసుకోవడం, నేలలో సేంద్రియ పదార్థాన్ని పెంచడం, జీవ ఆధారిత ఇన్‌పుట్‌లను అవసరానికి అనుగుణంగా వినియోగించడం ద్వారా నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చని కేవీకే శాస్త్రవేత్త రైతులకు వివరించారు. పెన్‌పహాడ్ మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్ మాట్లాడుతూ వరి పంటకు అధిక మొత్తంలో నీరు అవసరమవుతుందని నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో వరి సాగు చేయడం వల్ల పంట మధ్యలో నీటి కొరత ఏర్పడి దిగుబడులపై ప్రభావం పడే అవకాశం ఉందని తెలిపారు. రైతులు తమ భూముల స్వభావం నేలలోని తేమ నీటి లభ్యతను బట్టి అనువైన ఆరుతడి పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు పంట మార్పిడి విధానాన్ని పాటించడం భూసార పరీక్షల ఆధారంగా ఎరువులను వినియోగించడం సేంద్రియ ఎరువులను ప్రోత్సహించడం ద్వారా నేల సారవంతతను కాపాడుకోవచ్చని వివరించారు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా శాస్త్రీయ సాగు పద్ధతులను అవలంబించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈవో శ్రావణి, సర్పంచ్ సుందరి రామారావు మరియు ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ లక్ష్మి నారాయణ, కార్యదర్శి గీత, వెంకటేశ్వర్లు,నాగయ్య ,రవి,కటకం వెంకటేశ్వర్లు,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హర్షిని పుట్టినరోజు వేడుకలు

రామన్నపేట నవంబర్ 3

(ప్రజా జ్యోతి)



రామన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన లవణం నరేంద్ర పావని ల కుమార్తె చిన్నారి హర్షిని స్వగృహంలో కేక్ కట్ చేసి ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించినారు . చిన్నారి తో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించినవారునానమ్మ చంద్రకళ, ఉపేంద్ర జానకి.,ఉషశ్రీ ,జ్యోతి శ్రీ, కోట సుధాకర్,ఎదగాని రాజు, లవణం సాయికుమార్, ఠాగూర్ విశ్వ సాయి, ఉమేష్, స్నేహితులు, బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



ధనమే లోకం.. కుటుంబ బంధాలే భారం!

– పరుగుల జీవితంలో పలకరింపుల కరువు!

– ఆస్తులు, అంతస్తుల కంటే ఆప్యాయతలే ముఖ్యం..

– కుటుంబమే మనిషికి నిజమైన బలం!

భూదాన్ పోచంపల్లి, నవంబర్ 3 (ప్రజాజ్యోతి):

మనిషి జీవితంలో ఎన్నో బంధాలు ఏర్పడతాయి. స్నేహాలు, పరిచయాలు, ఆర్థిక సంబంధాలు కాలానుగుణంగా మారిపోవచ్చు. కానీ పుట్టుకతో ఏర్పడే కుటుంబ బంధాలకు మాత్రం ప్రత్యేకమైన స్థానం ఉంటుంది. మనిషి ఎన్ని విజయాలు సాధించినా, ఎంతటి సంపద సంపాదించినా, జీవితంలో ఎదురయ్యే కష్టసుఖాల్లో తోడుగా నిలిచేది కుటుంబ సభ్యులే. అందుకే కుటుంబానికి మించిన సంపద లేదని, కుటుంబ అనుబంధాలకు మించిన ఆనందం లేదని పెద్దలు చెబుతుంటారు.కానీ నేటి ఆధునిక జీవన విధానంలో కుటుంబ బంధాలకు క్రమంగా ప్రాధాన్యత తగ్గిపోతుండటం ఆందోళన కలిగిస్తోంది. ఉరుకుల పరుగుల జీవితం, సంపాదనపై మోజు, వ్యక్తిగత ఆలోచనలు, అహంకారం, చిన్న చిన్న మనస్పర్థలు కుటుంబాల్లో దూరాన్ని పెంచుతున్నాయి. ఒకే ఇంట్లో నివసిస్తున్నా ఒకరితో ఒకరు మనసు విప్పి మాట్లాడుకోలేని పరిస్థితులు కనిపిస్తున్నాయి. గతంలో కుటుంబ సభ్యులందరూ కలిసి భోజనం చేస్తూ తమ రోజువారీ అనుభవాలను పంచుకునేవారు. ప్రస్తుతం ప్రతి ఒక్కరూ తమ పనుల్లో, మొబైల్ ఫోన్లలో నిమగ్నమవుతూ పక్కనే ఉన్న మనుషులతో మాట్లాడటానికే సమయం కేటాయించలేకపోతున్నారు.

తల్లిదండ్రుల ప్రేమకు వెలకట్టగలమా?

కన్నబిడ్డల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు ఎన్నో త్యాగాలు చేస్తారు. తమ సంతోషాలను పక్కనపెట్టి పిల్లల ఎదుగుదల కోసం జీవితాంతం కష్టపడతారు. అలాంటి తల్లిదండ్రులు వృద్ధాప్యంలోకి అడుగుపెట్టినప్పుడు వారికి కావాల్సింది పెద్ద పెద్ద బహుమతులు, ఆస్తులు కాదు.. తమ పిల్లలు కాసేపు పక్కన కూర్చొని ప్రేమగా మాట్లాడే మాటలు మాత్రమే. కానీ కొందరు పిల్లలు ఉద్యోగాలు, వ్యాపారాలు, ఇతర బాధ్యతల పేరుతో తల్లిదండ్రులకు సమయం కేటాయించలేక పోతున్నారు. మరికొందరు వారిని భారంగా భావించడం బాధాకరం. తల్లిదండ్రులు ఉన్నప్పుడే వారి విలువను గుర్తించాలి. వారు మన కోసం చేసిన త్యాగాలను ఎప్పటికీ మరిచిపోకూడదు.

చిన్న చిన్న గొడవలతో తెగిపోతున్న అనుబంధాలు

అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్ల మధ్య ఉండాల్సిన ప్రేమానురాగాలు ఆస్తి తగాదాలు, ఆర్థిక లావాదేవీలు, అపార్థాల కారణంగా దెబ్బ తింటున్నాయి. చిన్న విషయాలకే మాటలు పెంచుకోవడం, ఒకరిపై మరొకరు కోపం పెంచుకోవడం, చివరకు మాట్లాడుకోవడం మానేయడం వంటి పరిణామాలు కుటుంబాల్లో చోటుచేసుకుంటున్నాయి. ఒకప్పుడు కష్టంలో ఒకరికి ఒకరు అండగా నిలిచిన బంధువులు, నేడు అవసరాలకే పరిమితమవుతున్నారనే భావన



వ్యక్తమవుతోంది. డబ్బు కోసం రక్తసంబంధాలను దూరం చేసుకోవడం వల్ల తాత్కాలికంగా ఏదైనా ప్రయోజనం కలిగినా, జీవితాంతం మిగిలేది బాధ, ఒంటరితనమే.

భార్యాభర్తల మధ్య అవగాహనే కుటుంబానికి పునాది

కుటుంబ జీవనంలో భార్యాభర్తల అన్యోన్యత ఎంతో ముఖ్యం. ఒకరి అభిప్రాయాలను మరొకరు గౌరవించుకోవడం, కష్టసమయాల్లో ధైర్యం చెప్పుకోవడం, బాధ్యతలను సమానంగా పంచుకోవడం ద్వారా కుటుంబ జీవితం సంతోషంగా సాగుతుంది. అయితే అనుమానాలు, అహంకారం, ఆర్థిక సమస్యలు, చిన్న చిన్న అపార్థాలు పెద్ద గొడవలకు దారితీస్తున్నాయి. వీటి ప్రభావం పిల్లలపై కూడా పడుతోంది. తల్లిదండ్రుల మధ్య గొడవలను చూస్తూ పెరిగే పిల్లలు మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంది. అందుకే సమస్య వచ్చినప్పుడు ఒకరినొకరు నిందించుకోకుండా కూర్చొని మాట్లాడుకోవడం అవసరం.

పిల్లలకు ఆస్తుల కంటే మంచి విలువలు నేర్పాలి

పిల్లలకు మంచి చదువు, మంచి ఉద్యోగం, సౌకర్యవంతమైన జీవితం అందించాలని ప్రతి తల్లిదండ్రి కోరుకుంటారు. అయితే వాటితోపాటు కుటుంబ విలువలు, పెద్దల పట్ల గౌరవం, ఇతరుల పట్ల ప్రేమ, కష్టాల్లో ఉన్నవారికి సహాయం చేసే మనస్తత్వం కూడా నేర్పాలి. పిల్లలతో ప్రతిరోజూ కొంత సమయం గడపాలి. వారి అభిప్రాయాలను వినాలి. కుటుంబ సభ్యులందరూ కలిసి గడిపే సమయమే పిల్లలకు జీవితాంతం గుర్తుండిపోయే మధుర జ్ఞాపకంగా మిగులుతుంది.

సంపద కంటే సంతోషమే గొప్పది.. బంధాలే నిజమైన ఆస్తి

మనిషి జీవితంలో డబ్బు అవసరమే. కానీ డబ్బే జీవితం కాదు. ఎంతటి సంపద ఉన్నా మనసులో ప్రశాంతత లేకపోతే ఆ జీవితానికి అర్థం ఉండదు. మనం సంపాదించిన ఆస్తులు మనతో పాటు రావు. కానీ మనం పంచిన ప్రేమ, చూపిన ఆప్యాయత, కాపాడుకున్న



బంధాలు ఇతరుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయి. అందుకే కోపాన్ని తగ్గించుకోవాలి, అహంకారాన్ని విడిచిపెట్టాలి, క్షమించే గుణాన్ని అలవర్చుకోవాలి. ఎవరు తప్పు చేసినా మాట్లాడి సమస్యను పరిష్కరించుకోవాలి. కుటుంబ సభ్యుల మధ్య ప్రేమ, నమ్మకం, పరస్పర గౌరవం పెంపొందించుకోవాలి.కుటుంబం అంటే కేవలం నాలుగు గోడల మధ్య నివసించడం కాదు.. ఒకరి బాధను మరొకరు అర్థం చేసుకోవడం, ఒకరి కన్నీటిని మరొకరు తుడవడం, సంతోషాన్ని అందరూ కలిసి పంచుకోవడం. జీవితంలో ఎంత ఎత్తుకు ఎదిగినా మన మూలాలను, మన కోసం ఎదురుచూసే కుటుంబ సభ్యులను మరిచిపోకూడదు.నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ ఒక్కసారి ఆలోచించాల్సిన విషయం ఏమిటంటే.. మనం డబ్బు సంపాదించడానికి కుటుంబాన్ని వదిలేస్తున్నామా? లేక కుటుంబం సంతోషంగా ఉండటానికే సంపాదిస్తున్నామా? అనే ప్రశ్నకు మనమే సమాధానం చెప్పుకోవాలి. కుటుంబ సభ్యులతో మాట్లాడటానికి రోజులో కొంత సమయం కేటాయించాలి. పండుగలు, పుట్టినరోజులు, ప్రత్యేక సందర్భాలను కలిసి జరుపుకోవాలి. చిన్న చిన్న సంతోషాలను పంచుకుంటూ బంధాలను మరింత బలోపేతం చేసుకోవాలి.కుటుంబ బంధాలను గౌరవిద్దాం.. అనుబంధాలను కాపాడుకుందాం.. ప్రేమతో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరం బాధ్యత తీసుకుందాం. ఎందుకంటే కుటుంబం బాగుంటేనే మనిషి జీవితం బాగుంటుంది.. కుటుంబాలు బలంగా ఉంటేనే సమాజం సంతోషంగా ఉంటుంది.

ఉద్యమకారుడి మృతి ప్రభుత్వ హత్యే: సంజయ్ దాస్ గౌడ్

చిట్యాల నవంబర్ 03 (ప్రజా జ్యోతి):



చిట్యాల: జనగామ జిల్లా బచ్చన్నపేటకు చెందిన తెలంగాణ ఉద్యమకారుడు లక్ష్మణ్ గౌడ్ మృతి ఆత్మహత్య కాదని, ప్రభుత్వ హత్యేనని తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చిట్యాల పట్టణంలోని ఆయన నివాసంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంద వేణుగోపాల్ రెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జోగు లింగస్వామితో కలిసి విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ కోసం కొట్లాడిన బిడ్డను రాష్ట్రం వచ్చాక కూడా ఆదుకోలేకపోయామని, ఉద్యోగాలు, గుర్తింపు ఆశించిన ఆయనకు అప్పులు, అవమానాలే మిగిలాయని ఆవేదన వ్యక్తం చేశారు. లక్ష్మణ్ గౌడ్ కుటుంబానికి రూ.25 లక్షల నుంచి కోటి వరకు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని, భార్య స్వప్నకు ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి పిల్లల చదువు బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ అప్పులు మాఫీ చేయాలని, ఉద్యమకారులందరికీ 250 గజాల ఇంటి స్థలం, ఉద్యోగాల్లో రిజర్వేషన్ అమలు చేయాలని కోరారు.

ప్రతి గింజను కొనుగోలు చేస్తాం

- ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట, నవంబర్ 3

రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే వేముల వీరేశం స్పష్టం చేశారు. మంగళవారం నాడు మండలంలోని సర్నేను గూడెం ,వెల్లంకి, సిరిపురం,బోగారం గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకేపీ సెంటర్లను ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.గ్రామీణ మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, స్వయం సహాయక సంఘాల బలోపేతానికి కట్టుబడి ఉన్నామని అన్నారు. ఈ × ఐకెపి కేంద్రాల ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలు, రుణ సదుపాయాలు మరింత చేరువవుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పున్న జగన్మోహన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి,వలిగొండ రామన్నపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు గంగుల వెంకట్ రాజిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్, గుత్తా నర్సిరెడ్డి, వనం చంద్రశేఖర్, ఎండి అక్రమ్, శంబాల వెంకటేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు, ఐకెపి సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.





టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శిగా భాను ప్రకాష్

మల్లేపల్లి,నవంబర్ 03,(ప్రజాజ్యోతి):

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) నల్లగొండ జిల్లా ఏడవ మహాసభలు కట్టంగూర్‌లో ఘనంగా జరిగాయి. ఈ మహాసభల్లో కొండమల్లేపల్లి జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాల బయోసైన్స్ ఉపాధ్యాయుడు ఎస్. భాను ప్రకాష్ జిల్లా కార్యదర్శిగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణకు, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. విద్యారంగ అభివృద్ధి, ఉపాధ్యాయుల సంక్షేమం, సంఘ బలోపేతమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.భాను ప్రకాష్ ఎన్నిక పట్ల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షులు బక్క శ్రీనివాస చారి, మల్లేపల్లి మండల అధ్యక్షులు కే. నరేందర్, ప్రధాన కార్యదర్శి జి. చిన్న ముత్యాలు పాల్గొన్నారు.



దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

- ఎమ్మెల్యే వేముల వీరేశం

- సుంకేనపల్లి గుండ్రంపల్లి లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



చిట్యాల నవంబర్ 03 (ప్రజా జ్యోతి)

చిట్యాల మండలం గుండ్రాంపల్లి, సుంకనపల్లి గ్రామాల్లో ప్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం మద్దతు ధరకే కొనుగోలు చేస్తుందని తెలిపారు.రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు.కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, ధాన్యం తేమ శాతం విషయంలో రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో గుండ్రంపల్లి ప్యాక్స్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్ రెడ్డి, ఎమ్మార్వో విజయ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు చిన్న మల్లయ్య, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కాటం వెంకన్న,ఆర్ ఐ జానీ షరీఫ్,సర్పంచులు బత్తుల లక్ష్మీ ప్రసన్న నరసింహ గౌడ్,ఆవుల సునీత యాదయ్య యాదవ్,బొంగోని చెరువు సర్పంచ్ కట్ట ఆశయ, గుండ్రంపల్లి ఉపసర్పంచ్ ఆకుల కృష్ణ,బండ గిరిజ అంజయ్య,దోర్నాల రామచంద్రం,అంతటి నరసింహగౌడ్,సుర్గి లింగస్వామి గౌడ్, అధికారులు, రైతులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



విద్యార్థులకు వైద్య పరీక్షలు.. నోట్‌బుక్స్ పంపిణీ

చౌటుప్పల్, నవంబర్ 3 (ప్రజా జ్యోతి):

విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభివృద్ధికి దివీస్ ల్యాబొరేటరీస్ సంస్థ చేయూతనందిస్తోందని అంకిరెడ్డిగూడెం సర్పంచ్ సూర్వి మల్లేష్‌గౌడ్ అన్నారు. మంగళవారం అంకిరెడ్డిగూడెం ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఉచిత వైద్య, కంటి పరీక్షల శిబిరం నిర్వహించారు. డాక్టర్ జయంత్‌కుమార్ బృందం విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రి వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించారు. అనంతరం రూ.80,362 విలువైన నోట్‌బుక్స్‌ను సర్పంచ్ చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, దివీస్ ప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



నల్గొండలో తాగునీరు, పారిశుద్ధ్య నిర్వహణ బాగుంది..

– జాతీయ మానవ హక్కుల కమిషన్ స్పెషల్ మానిటర్ డాక్టర్ అనిమేష్ భట్టాచార్య

– విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి..– పాఠశాలల్లో తాగునీటి ట్యాంకుల శుభ్రత తప్పనిసరి..

– జిల్లా అధికారుల పనితీరుపై అభినందనలు..







నల్గొండ, నవంబర్ 3 (ప్రజా జ్యోతి):

నల్గొండ జిల్లాలో రక్షిత మంచినీటి సరఫరా, పారిశుద్ధ్యం, పరిశుభ్రత నిర్వహణ తీరు బాగుందని జాతీయ మానవ హక్కుల కమిషన్ స్పెషల్ మానిటర్ డాక్టర్ అనిమేష్ భట్టాచార్య అన్నారు. జిల్లాలో తాగునీరు, పారిశుద్ధ్యం, పరిశుభ్రత అమలు తీరును అధ్యయనం చేసేందుకు రెండు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం నల్గొండకు వచ్చిన ఆయనకు ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, జిల్లా అధికారులు పూల మొక్కలు అందజేసి ఘన స్వాగతం పలికారు.అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించిన ఆయన జిల్లాలో తాగునీటి సరఫరా, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, మారుమూల గిరిజన ప్రాంతాల్లో పారిశుద్ధ్యం, పరిశుభ్రత, విద్య, వైద్య సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. గతంలో ఫ్లోరైడ్ సమస్య ఎదుర్కొన్న ప్రాంతాల్లో చేపడుతున్న చర్యలను సమీక్షించారు.మిషన్ భగీరథ ద్వారా ప్రజలకు అందిస్తున్న తాగునీటి సరఫరా వివరాలను ఎస్ఈ నాగేశ్వరరావు వివరించగా, పారిశుద్ధ్యం, ఆరోగ్య అంశాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాహుల్, పాఠశాల విద్య, విద్యార్థుల సౌకర్యాలను జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్ రావు, అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ, పిల్లల ఆరోగ్య వివరాలను జిల్లా సంక్షేమ అధికారి లావణ్య వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనిమేష్ భట్టాచార్య మాట్లాడుతూ.. జిల్లాలో విద్యార్థులకు అందిస్తున్న వైద్య, ఆరోగ్య, పారిశుద్ధ్య కార్యక్రమాలు చక్కగా నిర్వహిస్తున్నారని జిల్లా యంత్రాంగాన్ని, అధికారులను అభినందించారు. మారుమూల గిరిజన ప్రాంతాలతో పాటు అన్ని గ్రామాలు, మున్సిపల్ పట్టణాల్లో రక్షిత మంచినీటి సరఫరా నిరంతరం కొనసాగించాలని సూచించారు.ఎల్ నినో పరిస్థితుల దృష్ట్యా నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించాలని, పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని తాగునీటి ట్యాంకులను తరచూ శుభ్రం చేయాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఆర్ఓ ప్లాంట్ల నిర్వహణ వివరాలను కూడా అడిగి తెలుసుకున్నారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, మిషన్ భగీరథ ఎస్ఈ నాగేశ్వరరావు, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొని రక్షిత మంచినీరు, పారిశుద్ధ్యం, వైద్య, ఆరోగ్యం, విద్య అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

సీజ్ చేసిన బైకులను విక్రయించినట్లు ఆరోపణలు.. కానిస్టేబుల్ సస్పెండ్!

రూ.5,500కు పల్సర్ బైక్ విక్రయం..

మరో బైక్ రూ.4,500కు అమ్మినట్లు విచారణలో వెల్లడి

నల్గొండ , నవంబర్ 3: (ప్రజాజ్యోతి ప్రతినిధి)

నకిరేకల్ పోలీస్ స్టేషన్ పరిధిలో సీజ్ చేసిన మోటార్ సైకిళ్లను అక్రమంగా విక్రయించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న పోలీస్ కానిస్టేబుల్‌పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారు. కేతెపల్లి పోలీస్ స్టేషన్‌కు చెందిన పోలీస్ కానిస్టేబుల్ తోట్ల సైదులు (పీసీ 1322)ను విధుల నుంచి సస్పెండ్ చేస్తూ నల్గొండ జిల్లా ఎస్పీ నవంబర్ 2న ఉత్తర్వులు జారీ చేశారు.ఎస్పీ ఉత్తర్వుల ప్రకారం.. కరోనా సమయంలో వనస్థలిపురం పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైమ్ నంబర్ 277/2021 కేసులో నిందితుడిగా ఉన్న జెల్లెల వీరేంద్రకు నంబర్ లేని పల్సర్ 150 సీసీ మోటార్ సైకిల్‌ను రూ.5,500కు కానిస్టేబుల్ విక్రయించినట్లు ఆరోపణలు ఉన్నాయి. అనంతరం వీరేంద్ర తన పాత పల్సర్ బైక్ రిజిస్ట్రేషన్ నంబర్‌ను ఈ వాహనానికి అమర్చి వ్యక్తిగత అవసరాలకు వినియోగించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.అంతేకాకుండా, మరో నంబర్ లేని పాత పల్సర్ మోటార్ సైకిల్‌ను కూడా కానిస్టేబుల్ పోలీస్ స్టేషన్ నుంచి అడేపు రమేష్ అనే వ్యక్తికి అనధికారికంగా ఇచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయి. సదరు వ్యక్తి ఆ బైక్‌ను గుర్తుతెలియని వ్యక్తికి రూ.4,500కు విక్రయించి, ఆ మొత్తాన్ని కానిస్టేబుల్‌కు అందజేసినట్లు ఉత్తర్వుల్లో వెల్లడించారు. అదేవిధంగా ఫిర్యాదుదారులు, మధ్యవర్తుల ద్వారా కూడా డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయని ఎస్పీ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.ఈ వ్యవహారాన్ని తీవ్ర దుష్ప్రవర్తనగా పరిగణించిన జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు, తెలంగాణ రాష్ట్ర సివిల్ సర్వీసెస్ (సీసీఏ) నిబంధనలు 1991లోని రూల్ 8(1)(ఎ) ప్రకారం కానిస్టేబుల్ తోట్ల సైదులును సస్పెండ్ చేశారు. క్రమశిక్షణా చర్యలు పూర్తయ్యే వరకు సస్పెన్షన్ కొనసాగుతుందని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.



తీర్థయాత్రలకు ప్రత్యేక రైళ్లు..

- హైదరాబాద్ నుంచి భారత్ గౌరవ్ ప్రత్యేక తీర్థయాత్రలు..

- నాలుగు రైలు ప్యాకేజీలు..

దేశీయ, అంతర్జాతీయ విమాన యాత్రలూ

అందుబాటులో..- నవంబర్ 10 నుంచి ప్రత్యేక ప్యాకేజీలు.

ఎల్‌టీసీ సదుపాయం కూడా..- ఐఆర్‌సీటీసీ టూరిజం

అసిస్టెంట్ మేనేజర్ పి.వి. వెంకటేష్

నల్గొండ నవంబర్ 3, (ప్రజా జ్యోతి):

తీర్థయాత్రలు చేయాలనుకునే తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం ఐఆర్‌సీటీసీ భారత్ గౌరవ్ టూరిస్ట్ రైళ్ల ద్వారా నాలుగు ప్రత్యేక యాత్రా ప్యాకేజీలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ఐఆర్‌సీటీసీ టూరిజం అసిస్టెంట్ మేనేజర్ పి.వి. వెంకటేష్ తెలిపారు. నవంబర్ 10 నుంచి డిసెంబర్ 27 వరకు హైదరాబాద్ నుంచి సప్త జ్యోతిర్లింగ దర్శన్, దివ్య దక్షిణ యాత్ర, అయోధ్య, కాశీ, బైద్యనాథ్ ధామ్ యాత్రలను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్యాకేజీల ధరలు రూ.15,800 నుంచి ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. రైలు, బస్సు, హోటల్, భోజనం, సందర్శనా స్థలాలకు రవాణా, టూర్ ఎస్కార్ట్, ప్రయాణ బీమా, భద్రతా సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. అలాగే హైదరాబాద్ నుంచి కాశ్మీర్, అండమాన్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, తమిళనాడు దేశీయ విమాన ప్యాకేజీలతో పాటు శ్రీలంక రామాయణ యాత్రను కూడా అందుబాటులోకి తీసుకొచ్చారు. భారత్ గౌరవ్, దేశీయ విమాన ప్యాకేజీలకు ఎల్‌టీసీ వర్తిస్తుందని తెలిపారు. వివరాలకు 9701360701, 9281030744, 9281030734, 9281030727, 9281030759 నంబర్లను లేదా ఎఎఎ.అతీషిషిశీబతీఅంఎ.ఎశీఎ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఐఆర్‌సీటీసీ టూరిజం మానిటర్లు కొక్కుల ప్రశాంత్, గంగాధరి జయంత్, ట్రావెల్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.



అంతర్రాష్ట్ర దొంగల ముఠాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా పెట్టాలి

పెద్దవూర ఎస్సై గోపాల్ రావు సూచనలు





పెద్దవూర నవంబర్ 3 (ప్రజా జ్యోతి)

మండల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ తమ గ్రామాలు, కాలనీల భద్రతకు సహకరించాలని పెద్దవూర ఎస్సై గోపాల్ రావు ప్రజలకు సూచించారు. రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన అంతర్రాష్ట్ర



దొంగల ముఠాలు సంచరిస్తున్న నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని హెచ్చరించారు.గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు, అపరిచితుల కదలికలను గమనిస్తూ ఉండాలని, అనుమానం కలిగించే వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీసుల సహాయం కోసం 112 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు.ప్రతి గ్రామంలో, ప్రతి కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, వాటి ద్వారా నేరాల నియంత్రణకు అవకాశం ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా విలువైన వస్తువులు, ఆస్తుల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అసాంఘిక కార్యకలాపాలు, అనుమానాస్పద వ్యక్తుల సంచారంపై ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.ప్రజలు భయపడాల్సిన అవసరం లేదు. అప్రమత్తంగా ఉంటూ పోలీసులకు సహకరించాలి. ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యం అన్నారు.

ఎమ్మెల్సీ ఓటర్ల నమోదుకు ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు

అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

- తహసీల్దార్ కమలాకర్.....

అనంతగిరి, నవంబర్ 3 (ప్రజాజ్యోతి):



ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు ప్రక్రియను సులభతరం చేసి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించే లక్ష్యంతో అనంతగిరి తహసీల్దార్ కార్యాలయంలో ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారు. ఈ కేంద్రం ద్వారా ఓటరు నమోదుకు సంబంధించిన వివరాలను ప్రజలకు తెలియజేస్తూ, దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను కొనసాగిస్తున్నారు.ఈ సందర్భంగా తహసీల్దార్ కమలాకర్ స్వయంగా కార్యాలయానికి వచ్చిన అర్హులైన గ్రాడ్యుయేట్ల నుంచి ఎమ్మెల్సీ ఓటు నమోదు దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ఓటరు నమోదుకు అవసరమైన వివరాలు, దరఖాస్తు విధానం, సమర్పించాల్సిన ధ్రువపత్రాలపై హెల్ప్ డెస్క్ ద్వారా అవగాహన కల్పిస్తున్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలంటే ముందుగా ఓటరుగా నమోదు చేసుకోవడం తప్పనిసరి. ఈ నేపథ్యంలో అర్హత కలిగిన గ్రాడ్యుయేట్లు ఎవరూ నిర్లక్ష్యం చేయకుండా తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్‌ను సంప్రదించి తమ దరఖాస్తులను సమర్పించాలని అధికారులు సూచిస్తున్నారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసి, దరఖాస్తుల స్వీకరణను వేగవంతం చేస్తున్న తహసీల్దార్ కమలాకర్, కార్యాలయ సిబ్బంది తీరుపై పలువురు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజాస్వామ్యంలో తమ ఓటు హక్కును పొందాలని కోరుతున్నారు.

ప్రజా సమస్యలే ఎజెండాగా తీన్మార్ మల్లన్న పాదయాత్ర..

- నల్లగొండ నుంచి మునుగోడు వైపు బీసీ రాజ్యాధికార యాత్ర..

చిరు వ్యాపారులు, సంప్రదాయ వృత్తిదారులు, రైతులు, యువతతో ముచ్చటిస్తూ సమస్యలపై ఆరా..





నల్లగొండ, నవంబర్ 3 (ప్రజా జ్యోతి):

ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, వారి కష్టాలను ప్రత్యక్షంగా వింటూ తీన్మార్ మల్లన్న బీసీ రాజ్యాధికార యాత్ర కొనసాగిస్తున్నారు. యాత్ర 41వ రోజులో భాగంగా నల్లగొండ నుంచి మునుగోడు వైపు పాదయాత్ర చేపట్టిన ఆయన మార్గమధ్యంలో వివిధ వర్గాల ప్రజలను కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంప్రదాయ వృత్తిదారులు, చిరు వ్యాపారులు, రైతులు, యువకులతో ముచ్చటిస్తూ వారి జీవనోపాధి, సామాజిక సమస్యలపై ఆరా తీశారు.



వృత్తిదారులు, చిరు వ్యాపారులతో మాటామంతీ..

నల్లగొండ టౌన్ లైబ్రరీ వద్ద కేతేపల్లికి చెందిన విద్యార్థి సాయిని మల్లన్న కలిశారు. మేదరి సామాజికవర్గానికి చెందిన విజయ్ కుమార్ తమ సంప్రదాయ చాటలు అల్లే వృత్తి గురించి వివరించారు. పాతబస్తీలో ఇస్త్రీ దుకాణాలు నిర్వహిస్తున్న లక్ష్మణ్, శంకర్, భీమనపల్లికి చెందిన వారు తమ సమస్యలను మల్లన్న దృష్టికి తీసుకువచ్చారు.హౌసింగ్ బోర్డు వద్ద అరటిపండ్ల వ్యాపారులు మల్లయ్య, వెంకటమ్మలను కలిసిన మల్లన్న వారి జీవనోపాధి, వ్యాపార సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారి వద్ద అరటిపండ్లు కొనుగోలు చేశారు.

ఇల్లు మంజూరు చేయాలని వినతి..

గుర్రంపోడుకు చెందిన బొడ్డు సతీష్ తనకు ఇల్లు మంజూరు కాకుండా జానారెడ్డి కుమారుడు అడ్డుకుంటున్నారని ఆరోపిస్తూ, తనకు న్యాయం చేయాలని మల్లన్నను కోరారు.నల్లగొండకు చెందిన లింగస్వామి మల్లన్నను శాలువాతో సత్కరించారు. తన కుటుంబ సభ్యులతో కలిసి పాదయాత్రకు సంఘీభావం తెలిపారు. ట్రాన్స్‌పోర్ట్ వ్యాపారి ప్రవీణ్ సైతం మల్లన్నను కలిసి మద్దతు ప్రకటించారు.

కంచనపల్లిలో ఘన స్వాగతం..

నల్లగొండ మండలం కంచనపల్లి గ్రామంలో బీసీ మహిళ సంఘ్య నేతృత్వంలో గ్రామస్తులు హారతులతో మల్లన్నకు ఘన స్వాగతం పలికారు. గణేష్ నేతృత్వంలో యువకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పాదయాత్రకు సంఘీభావం తెలిపారు.అనంతరం గ్రామంలోని బంగారు మైసమ్మ అమ్మవారి ఆలయంలో మల్లన్న కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక రైతు రాములు మల్లన్నను కలిసి వ్యవసాయ సంబంధిత అంశాలపై చర్చించారు.ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, వివిధ వర్గాల ప్రజలతో మమేకమవుతూ తీన్మార్ మల్లన్న బీసీ రాజ్యాధికార యాత్ర మునుగోడు వైపు కొనసాగుతోంది.

మిర్యాలగూడలో పలు రైస్ మిల్లులపై సివిల్ సప్లై,స్టేట్ టాస్క్ ఫోర్స్, లీగల్ మెట్రాలజీ అధికారుల ఆకస్మిక తనిఖీలు

- ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారం బియ్యం విక్రయాలు జరపాలని ఆదేశం

- తూకల్లో తేడాలు ధరల వ్యత్యాసాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరిక

మిర్యాలగూడ, నవంబర్ 03,(ప్రజాజ్యోతి):

నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండల పరిధిలోని పలు రైస్ మిల్లుల్లో మంగళవారం స్టేట్ టాస్క్‌ఫోర్స్,లీగల్ మెట్రాలజీ ,సివిల్ సప్లై అధికారులు సంయుక్తంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా పలు మిల్లుల్లో ధాన్యం, బియ్యం కొనుగోలు, విక్రయాలకు సంబంధించిన స్టాక్ రికార్డులను అధికారులు పరిశీలించారు. అనంతరం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో ఏర్పాటుచేసిన అత్యవసర సమావేశంలో మిల్లర్స్ కు పలు సూచనలు హెచ్చరికలు చేశారు. ఎల్‌నినో ప్రభావం నెపంతో మార్కెట్‌లో బియ్యం ధరలను పెంచవద్దని,ప్రభుత్వం నిర్ణయించిన ధరకు మాత్రమే విక్రయాలు జరపాలని మిల్లు యజమానులను అధికారులు ఆదేశించారు. తూకాల విషయంలోగానీ,ధరల విషయంలోగానీ ఎలాంటి అవకతవకలకు పాల్పడినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు. అకాల కరువు కాలంలో మిల్లర్స్ వ్యాపార దృష్టితో కాకుండా, మానవీయ కోణంలో ఆలోచించాలని కోరారు.







నీటి నాణ్యత పరీక్షలపై స్పెషల్ మానిటర్ సంతృప్తి..

- మిషన్ భగీరథ శుద్ధి విధానాలపై ప్రశంసలు.. ఇతర రాష్ట్రాలకూ ఆదర్శమని అభిప్రాయం..

జాతీయ మానవ హక్కుల కమిషన్ స్పెషల్ మానిటర్ - డాక్టర్ అనిమేష్ భట్టాచార్య







నల్గొండ, నవంబర్ 3,(ప్రజా జ్యోతి):

జిల్లాలో ప్రజలకు స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీరు అందించేందుకు చేపడుతున్న నీటి శుద్ధి ప్రక్రియలు, నాణ్యత పరీక్షల నిర్వహణపై జాతీయ మానవ హక్కుల కమిషన్ స్పెషల్ మానిటర్ డాక్టర్ అనిమేష్ భట్టాచార్య సంతృప్తి వ్యక్తం చేశారు.మంగళవారం పానగల్ సమీపంలోని జిల్లా నీటి నాణ్యత ప్రయోగశాల (ఎన్ఏబీఎల్ ల్యాబ్), ఉదయసముద్రం వద్ద ఉన్న మిషన్ భగీరథ ఇంటేక్ వెల్, 35 ఎంఎల్‌డీ నీటి శుద్ధి కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ప్రయోగశాలలో నిర్వహిస్తున్న రసాయనిక, మైక్రోబయోలాజికల్ పరీక్షలు, రిజిస్టర్లు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల నీటి నమూనాల పరీక్షా నివేదికలను పరిశీలించారు.అనంతరం నీటి శుద్ధి విధానం, నాణ్యత పరీక్షలు, ప్రజలకు నీటి సరఫరా గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో అమలు చేస్తున్న నీటి శుద్ధి, నాణ్యత పర్యవేక్షణ విధానాలను అభినందిస్తూ, ఇదే తరహా విధానాలను ఇతర రాష్ట్రాల్లోనూ అమలు చేయాలని అభిప్రాయపడ్డారు.ఈ పర్యటనలో మిషన్ భగీరథ ఎస్ఈ నాగేశ్వరరావు, ఈఈ శాంతకుమారి, ఏఈఈ సంతోష్, ప్రయోగశాల ఇన్‌చార్జి పి. వీరారెడ్డి (డబ్ల్యూక్యూఎం కెమిస్ట్), బి. సుజాత (మైక్రోబయాలజిస్ట్), ఎస్. రేణుక (కెమిస్ట్), ప్రశాంతి, సత్యనారాయణ పాల్గొన్నారు.


కేటీఆర్‌తో దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ భేటీ

తెలంగాణ భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎమ్మెల్యే..

పార్టీ బలోపేతం, తాజా రాజకీయ పరిణామాలపై చర్చ

దేవరకొండ, నవంబర్ 03,

(ప్రజా జ్యోతి) :



బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)ను దేవరకొండ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్ర కుమార్ తెలంగాణ భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్‌తో రవీంద్ర కుమార్ ఆత్మీయంగా ముచ్చటించారు. పార్టీ ప్రస్తుత పరిస్థితులు, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన కార్యాచరణ, రాబోయే రోజుల్లో అనుసరించాల్సిన రాజకీయ వ్యూహాలు తదితర అంశాలపై ఇరువురు నేతలు చర్చించుకున్నట్లు తెలిసింది. ఈ భేటీ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం, ప్రజల్లో పార్టీకి మరింత ఆదరణ పెంచే అంశాలపై కూడా అభిప్రాయాలు పంచుకున్నట్లు సమాచారం. కేటీఆర్‌తో రమావత్ రవీంద్ర కుమార్ భేటీ కావడం బీఆర్ఎస్ శ్రేణుల్లో ఆసక్తిని కలిగించింది.

టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలిగా బడుగు అరుణ

చిట్యాల నవంబర్ 03 (ప్రజా జ్యోతి);

కట్టంగూర్ మండల కేంద్రంలో రెండు రోజులపాటు జరిగిన టీఎస్‌యూటీఎఫ్ నల్లగొండ జిల్లా మహాసభల్లో నూతన కార్యవర్గ ఎన్నిక నిర్వహించారు. చిట్యాల మండలం ఆరెగూడెం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బడుగు అరుణ వరుసగా మూడోసారి జిల్లా ఉపాధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా ఎన్నికై ప్రత్యేకత చాటారు. సంఘ బలోపేతం, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణే లక్ష్యంగా పనిచేస్తానని ఆమె స్పష్టం చేశారు. చిట్యాల మండలం నుంచి ఉపాధ్యాయులు ఎం.జానకి, జి.సతీష్ జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. మండల ఉపాధ్యాయ వర్గాల్లో వీరి ఎన్నిక పట్ల హర్షం వ్యక్తమవుతోంది.

